వైభవంగా దిన్నెపాటి గంగమ్మ తిరుణాల

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ ప్రాంత పరిధిలోని కదిరి వెళ్లే మార్గంలో వెలసిన దిన్నెపాటి గంగమ్మ తిరుణాల వైభవంగా నిర్వహించారు. ఏడాదికొకమారు ఈ జాతరను అత్యంత వేడుకగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా అమ్మవారికి ఇలవేల్పు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ తిరుణాలకు స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. కరోనా మహమ్మారి వంటి దుష్టశక్తుల నుంచి విముక్తి కల్పించాలని, సకల సంపదలు కలగాలని ఆయురారోగ్యాగలతో పాటు బోగభాగ్యాలను ప్రసాదించాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.

రవీంద్రారెడ్డి గెలుపు చారిత్రక అవసరం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు చారిత్రత అవసరమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టరు వరప్రసాద్‌లు పేర్కొన్నారు. పట్టణంలోని మారుతీ థియేటర్ తదితర ప్రాంతాలలో మంగళవారం రవీంద్రారెడ్డికి మద్దతుగా వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు, అలాగే ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై రవీంద్రారెడ్డికి స్పష్టమైన అవగాహన ఉందన్నారు. వీరి పరిష్కారం కోసం రవీంద్రారెడ్డి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఓ మంచి ఆలోచనతో రవీంద్రారెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయగా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకలేదన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసీపీ అభ్యర్థుల విజయానికి దోహదపడతాయన్నారు. భారీ మెజారిటీతో రవీంద్రారెడ్డి గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమం లో పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీభార్గవి, పార్నపల్లె కిశోర్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన బొగ్గుల ఓబుల్‌రెడ్డి (83) పరమపదించారు. ఓబుల్‌రెడ్డి చాలా ఏళ్లు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోనే ఉపాధ్యాయుడుగా పనిచేయడం ఎర్రగుంట్ల వాసి కావడంతో ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడు. వేలాది మంది విద్యార్థులకు గురువుగా వృత్తి ధర్మాన్ని పాటించిన ఓబుల్‌రెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈయన పనిచేసిన పాఠశాలల్లో విద్యార్థులకు క్రమశిక్షణ అలవరచేందుకు గట్టిగా కృషి చేశాడన్న ఖ్యాతి గడించి ఉన్నారు. కాగా వయోభారంతో అనారోగ్యం బారిన పడిన ఓబుల్‌రెడ్డి అనంత లోకాలకు పయనమయ్యారు. ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి ఘన నివాళులర్పించారు. భగవంతుని సన్నిధిలో ఆయన ఆత్మకు శాంతికలగాలని ప్రార్థించారు. మంగళవారం ఆయన పార్థీవ దేహానికి కుటుంబ సభ్యులు స్థానిక హిందు శ్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

రాష్ట్రంలో అధ్వాన్నంగా శాంతిభద్రతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అక్కాయపల్లె లోని తన సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా ఉన్నాయని రక్షించవలసిన పోలీసులే వైసీపీకి కొమ్ము కాస్తూ పార్టీ కార్యకర్తల లాగా వ్యవహరించడం ఎంతో దుర్మార్గమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరంలో వల్లభనేని వంశీ తన అనుచరులను ఉసిగొల్పి టిడిపి కార్యాలయముపై దాడి చేయడం ఎంతో దుర్మార్గమని ఆ సమయంలో ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమైపోయారని తెలిపారు. దాడి చేసిన వైసీపీ కార్యకర్తలను కాకుండా తెలుగుదేశం కార్యకర్తలను నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమని వల్లభనేని వంశీ రాష్ట్రానికి పట్టిన శని అని దమ్ముంటే టిడిపి గుర్తుపై గెలిచిన వంశి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశాడు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిని అరెస్ట్ చేసి పోలీస్ కస్టడీలో హింసించడం ఎంతో దారుణమని రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని గవర్నర్ వెంటనే జోక్యం చేసుకొని గన్నవరంలోని, ఎస్పీ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఇటువంటి దాడులను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొంటారని, మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

28న డా.జానమద్ది హనుమచ్ఛాస్త్రి నవమ వర్ధంతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈ నెల 28 మంగళవారం ఉదయం 10:00 గంటలకు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలోని బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపకులు డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి నవమ వర్ధంతి, స్మారకోపన్యాసం నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా వైవీయు బాధ్య ఉపకులపతి ఆచార్య రంగ జనార్దన, సభాధ్యక్షులుగా వైవీయూ కులసచివులు ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, ప్రధానవక్తగా పంచ సహస్రావధాని డా.మేడసాని మోహన్ (తిరుపతి), విశిష్ట అతిథులుగా శ్రీ అచలానంద ఆశ్రమం పీఠాధిపతులు స్వామి విరజానంద (బ్రహ్మంగారి మఠం), వైవీయూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్, పూర్వ శాసనమండలి సభ్యులు పోచంరెడ్డి సుబ్బారెడ్డి, జానమద్ది సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్ పాల్గొంటారన్నారు. జానమద్ది వారి ఆత్మీయులు, సి.పి.బ్రౌన్ మెమోరియల్ ట్రస్ట్ పూర్వ సంయుక్త కార్యదర్శి ఎం.జానకిరామ్, జానమద్ది వారి సన్నిహితులు, సాహితీవేత్త ఎస్.ఈశ్వరరెడ్డి (బ్రహ్మంగారి మఠం) ఆత్మీయ సత్కారం అందుకుంటారని, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి సభా సమన్వయం చేస్తారని తెలిపారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి యువ నాయకులు గిరి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియతమ నాయకులు శాసనమండలి సభ్యులు డిసి గోవిందరెడ్డి జన్మదిన సందర్భంగా ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సి.భాష, ఎంపిటిసి ఇసాక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాష రఫీ రవి జావిద్ ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎఫ్ఎంఎస్ తూచ్

- నష్టదాయకంగా కొత్త నిబంధనలు
- పరిస్థితి ఇలాగైతే నిర్వహణ దుర్లభం
- పనులు చేసేందుకు ససేమిరా అంటున్న గుత్తేదారులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో అభివృద్ధి పనులకు సంబందించిన నిధులు మంజూరుకాకపోవడంతో సంబందిత కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పనులు చేసి నెలలు కావస్తున్నా సదరు బిల్లులను శీఘ్రగతిన కాంట్రాక్టర్లకు ఇచ్చే చర్యలు మృగ్యమయ్యాయి. ఫలితంగా ఏవైనా అభివృద్ధి పనులను చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఉత్సాహం చూపడం లేదు. సహజంగా పురపాలికకు సంబందించి సీఎఫ్ఎంఎస్ పద్దులో పెద్ద మొత్తంలోనే నగదు నిల్వ ఉంటుంది. సుమారు రూ.కోటి వరకు నిధులు అందుబాటులో ఉంటాయని సమాచారం. పురపాలిక యంత్రాంగం చేసిన పనులకు సంబందించిన నివేదికలను పంపిన పిదప సదరు బిల్లులు మంజూరుకావడం సాంప్రదాయం. అయితే ఇక్కడ నివేదికలు వెళ్లడమే తప్ప బిల్లులు మంజూరవుతున్న ఘటనలు లేవన్న వాదన బలంగా వినిపిస్తోంది. సీఎఫ్ఎంఎస్ పద్దు నుండి పురపాలికకు సంబందించి అభివృద్ధి పనుల బిల్లులతో పాటు రక్షిత మంచినీటి పైపులైన్ల నిర్వహణ, లీకేజీలకు మరమ్మత్తులు, పారిశుధ్య విభాగానికి సంబందించి వాహనాల మరమ్మత్తులు, డీజల్ బిల్లులతో పాటు కార్యాలయ నిర్వహణకు అవసరమైన ఇతరత్రా అవసరాలకు నిధులు మంజూరుకావాల్సి ఉంటుంది. అయితే గత నవంబర్ మాసం నుండి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాకపోవడంతో ఇక్కడి పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. మూడు మాసాల డీజల్ బిల్లులు మంజూరు కావాల్సి ఉండగా ఒక్క నెల బిల్లులు మంజూరు చేసి చేతులు దులుపుకున్న వైనంతో ఇక్కడి యంత్రాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే వాహనాల నిర్వహణ, పైపులైన్ల లీకేజీలకు సంబందించి మరమ్మత్తు పనులకు కూడా గ్రహణం నెలకొనే ప్రమాదం పొంచి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పరిస్థితి అధ్వాన్నంగా ఉన్న కారణంగా పురపాలిక పరిధిలో చిన్నపాటి పనులు చేసేందుకు కూడా కాంట్రాక్టర్లు విముఖత వ్యక్తం చేస్తున్న దృశ్యం కనిపిస్తోంది. దీంతో మున్సిపల్ అధికారులు ఏమి చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. సీఎఫ్ఎంఎస్ బిల్లుల నమోదుకు సంబందించి ఇటీవల పలు నిబంధనలు ప్రవేశపెట్టారు. ఆ మేరకు ప్రతి నెల 11వ తేదీ నుండి 15వ తేదీ లోపు కేవలం నాలుగు రోజుల వ్యవధిలో నమోదుకు అవకాశం కల్పించారు. ఈ నిబంధనలు కాంట్రాక్టర్లకు నష్టదాయకంగా పరిణమించాయని చెప్పవచ్చు. ఉన్నతాధికారులు పురపాలికల్లోని క్షేత్రస్థాయి నిధుల ఆవశ్యకతను గుర్తించి ప్రాధాన్యత క్రమంలోనైనా సదరు బిల్లులను వెనువెంటనే మంజూరు చేసేలా చర్యలకు ఉపక్రమించాలని అభివృద్ధి కాముకులు అభిప్రాయపడుతున్నారు.

28న ఆప్ కి ఆవాజ్ నగర మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈనెల 28వ తేదీన ఆప్ కి అవాజ్ నగర మహాసభను జయప్రదం చేయాలని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షు కార్యదర్శిలు ఆరిఫ్‌ఖాన్, మక్బుల్ భాషలు మంగళవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్ కి ఆవాజ్ రాష్ట్రవ్యాప్తంగా 2016లో స్థాపించటం జరిగిందని నగరంలో కూడా 2016 నుండి స్థానికంగా మైనార్టీల సమస్యల పైన మైనార్టీలకు రావాల్సిన హక్కుల పైన పోరాటాలు చేస్తూ ముందుకు పోతుందని వారన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మైనార్టీల పట్ల వారి వర్గాల పట్ల ఎన్నికల రూపంలో ఇచ్చిన హామీల కోసం పోరాటాలు చేస్తూ స్థానిక ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని వారు అన్నారు. జిల్లాలో నగరంలో మైనార్టీలకు సంబంధించిన ఆస్తులు భూ అక్రమ కాకుండా చాలా ప్రాంతంలో అద్దుగించుకోవడం జరిగిందని మైనార్టీలకు సంబంధించిన కేంద్ర బడ్జెట్లో మైనార్టీలకు విద్యా ఉపాధిలో బడ్జెట్ తగ్గించటంపై రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలకు తెలిసే విధంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రచారం చేయటం మైనార్టీలపై దాడులు జరిగినప్పుడు అన్ని పార్టీల నాయకులను చైతన్యం పరచటం వాటిపైన పోరాటాలకు అన్ని కమిటీలతో జైంట్ ఆష్షన్ కమిటీలు ఏర్పాటు చేయటం లాంటివి ఆప్ కి ఆవాజ్ పోరాటాలు చేస్తూ ఉందన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తు కర్తవ్యాల కోసం ఈ నెల 28వ తేదీన ఆప్ కి ఆవాజ్ నగర మహాసభను నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిటీలను ఏప్రిల్ చివరి వరకు పూర్తి చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించడం జరిగిందని వారన్నారు. మైనార్టీల హక్కుల కోసం జరిగే పోరాటంలో భాగ్యస్వాములు కావాలని ఈనెల 28న జరుగు సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

బీజేపీ అభ్యర్థికి ఒక అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నూగునూరు రాఘవేంద్రకు ఒక అవకాశం ఇచ్చి చూడాలని భారతీయ జనతా పార్టీ బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి అన్నారు. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల ఎందు పని చేస్తున్న ఉపాధ్యాయ ఉపాధ్యాయేత్ర సిబ్బందిని కలిసి భాజాపాకు ఒక అవకాశం ఇచ్చి రాయలసీమ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం రాయలసీమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తుందన్నారు. రాయలసీమలోని నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ రకాల పరిశ్రమలను మంజూరు చేసిన విషయం మర్చిపోకూడదు అన్నారు. రాయలసీమలో ముఖ్యమైన నగరాలను కలుపుతూ జాతీయ రహదాలను నిర్మించేందుకు నిధులను మంజూరు చేయడంతో పాటు పనులను మొదలు పెట్టడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలిస్తే రాయలసీమ సస్య శ్యామలం అవుతుందన్నారు. ఆయన వెంట భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య ఉపాధ్యక్షుడు బుసెట్టి సుధాకర్ ఉన్నారు.

తక్షణమే పేదలకు భూ పంపిణీ చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-బద్వేల్ : అసైన్మెంట్ కమిటీ జరిపి దాదాపు పది సంవత్సరాలు కావస్తుంది ఇప్పటివరకు అసైన్మెంట్ కమిటీ జరపకుండా జాప్యం చేయడం సరికాదని తక్షణమే అసైన్మెంట్ కమిటీ జరిపి పేదలకు భూ పంపిణీ చేయాలని సిపిఐ బద్వేల్ మండల కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు అనంతరాజ పురం పంచాయతీలోని తిమ్మరాజు పల్లె నక్కలగండి ప్రాంతంలోని భూమిలేని నిరుపేదలతో కలిసి మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేలు మాట్లాడుతూ ఏండ్ల తరబడి భూ సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతుంటే అధికారులు పట్టి పట్టినట్టు వ్యవహరించడం వల్ల పేదలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వారి ఆవేదన వినే నాథుడే లేక పోవడం చాలా బాధాకర మన్నారు. తక్షణమే గుర్తింపు కలిగిన పార్టీల నాయకులను గుర్తించి అసైన్మెంట్ కమిటీలో వారిని చేర్చి అసైన్మెంట్ కమిటీ జరిపి ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి చొప్పున భూ పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ పై స్పష్టమైనటువంటి వైఖరిని ప్రకటించకపోతే పేదలతో దళితులతో కలిపి బద్వేలు ప్రాంతంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేలు నాయకులు ఓబయ్య, కళ్యాణ్, వెంకటయ్య, అమరావతి, అయ్యవారమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాతృబాషను మరవద్దు

విశలాంధ్ర-ప్రొద్దుటూరు: పరబాషలు ఎన్ని నేర్పినా మాతృ బాషను మరవద్దు అని, ఇతర బాషలలో మాట్లాడటం గొప్పగా భావించి మన మాతృ బాషను విస్మరించడం తగదని మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య పేర్కొన్నారు. తెలుగు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృబాష దినోత్సవం సందర్భంగా మంగళవారం మున్సిపల్ పార్కులోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలుగు బాషలో ఉన్నన్ని ప్రక్రియలు ఇతర బాషలలో లేవని, అవధానము పద్యము మన బాష సొంతమని వాటిని భావితరాలకు అందించాలని కోరారు. తెలుగు పరిరక్షణ సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ పార్కులో గల విగ్రహాన్ని నూతన సంవత్సరం ప్రారంభంనాటికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. తెలుగుబాష సంఘం రాష్ట్ర సభ్యుడు తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ మన రాష్ట్రం కంటే విదేశాలకు వెళ్లిన వారు చక్కగా తెలుగు మాట్లాడుతున్నారని, మనం తెలుగును భావితరాలకు అందించాలని కోరారు. ప్రొద్దుటూరులో దుకాణాల బోర్డులను ఆంగ్లంలో నుండి తెలుగులోకి మార్చాలని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ, ప్రభుకుమార్, ఆరవేటి నాగరాజు, చంద్రశేఖర్, పుత్తూరు సుబ్రమణ్యం, కొత్తపల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కడపలో అత్యాధునిక ఆర్తో ,మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కడప పట్టణం నందు కొత్త బస్టాండు వద్ద అంబేద్కర్ సర్కిల్ నందు అత్యధిక సౌకర్యాలతో జె బి హాస్పిటల్ 24వ తేదీ ఫిబ్రవరి న ప్రారంభం ప్రముఖ కీళ్ల మార్పిడి మరియు కీహెూల్ సర్జన్ డాక్టర్ జహంగీర్ భాషా గారు మరియు హాస్పిటల్ ఎండి డాక్టర్ జయ భారతి గారు మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు పూర్తి ఆర్థోపెడిక్ చికిత్సలు అనగా ప్రైమరీ మరియు రివిజన్ రీప్లేస్మెంట్ సర్జరీలు,కి హెూల్ సర్జరీలు, కాంప్లెక్స్ ట్రామ కండిషన్లకు అత్యాధునిక పరికరాల చేత అత్యా ధునిక ఆపరేషన్ చేయబడును అని తెలిపారు. మునుపెన్నడి లేనివిధంగా రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా రీ జనరేటివ్ ఆర్థోపెడిక్ సెంటర్ మరియు అడ్వాన్స్ రుమటాలజీ సెంటర్ నెలకొల్ప బడిందని తెలిపారు. మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పి, కీళ్లవాతమును సూది తోనే నయం చేసే విధానము ప్రారంభించారు. రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ అనే ట్రీట్మెంట్ కన్నా అది తక్కువ ధరతో మోకాలు నొప్పి తగ్గించే జనికులర్ బ్లాక్ అనే ట్రీట్మెంట్ ని ప్రారంభించడం జరిగింది. మొట్టమొదటిసారిగా ఓజోన్ తెరపి మరియు ఐఎల్ఆర్ఎ, పిఆర్‌పి, బిమాక్‌ల చేత కంబైన్డ్ ట్రీట్మెంట్ చేత మోకాళ్ళ నొప్పి మరియు నడుము నొప్పి ని పూర్తిగా నయం చేయడం జరుగుతుంది అని తెలిపారు. తమ వద్ద పాలిట్రామ మరియు అన్ని రకము లైన కేసులు 24 గంటలు తీరసుకో బడును అని తెలిపా రు. బర్డ్స్ తరహా మోకాళ్ళ మార్పిడి సేవలు అతి తక్కువ ధరకు మరియు అత్యున్నత నాణ్యతతో మరియు గొప్ప నైపుణ్యముతో, అత్యాధునిక మరియు యాంటీబయాటిక్ కోటెడ్ వాల్స్ గల ఆపరేషన్ థియేటర్లలో చేయబడును అని తెలిపారు తెలిపారు. ఆపరేషన్ చేయించుకుని చీము పట్టినను, ఆపరేషను ఫెయిల్ అయినను ఆరోగ్యశ్రీ కింద తిరిగి ఆపరేషన్ చేసి నడి పించబడును అని తెలిపారు. రుమటాలజీ (కీళ్లవాతము)నందు బయోలాజికల్ రుమటాలజీ ట్రీట్మెంట్ ప్రారంభించబడింది అని తెలిపారు. ఈ ట్రీట్మెంట్ ద్వారా జబ్బు మూలాన్ని సరి చేస్తామన్నారు. ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

తిరుణాళ్లకు సిద్ధమవుతున్న పల్లెటూళ్లు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పల్లెటూళ్లు తిరుణాళ్లకు సిద్ధమవుతున్నాయి. శివరాత్రి పండుగ అనంతరం పులివెందుల నియోజకవర్గంలో చాలా గ్రామాలు చల్లముద్ద మహెూత్సవ వేడుకలను నిర్వహించుకోవడం ఆనవాయతీగా వస్తోంది. బహుశా శివరాత్రి నాటికి వ్యవసాయంలో చేరాల్సిన దిగుబడి మొత్తం ఇళ్లను చేరుతుంది. ఈ నేపథ్యంలో తిరుణాళ్లు జాతరలు, దేవరలు, చల్లముద్ద మహెూత్సవ వేడుకల వైపు గ్రామీణులు మొగ్గుచూపుతారు. ఉగాది పండుగ వచ్చేలోపు పలు గ్రామాలు ఈ వేడుకలను జరుపుకోవడం పరిపాటి. పప్పు పాయసాలతో పాటు మాంసం ముక్క తినదే గ్రామీణులు సంతృప్తి చెందరు. ఏడాదికొకమారు నిర్వహించుకునే ఈ వేడుకలకు జాతీయహెూదాలో నిర్వహించుకునే పండుగల కంటే ఘనమైన చరిత్ర ఉంది. ముఖ్యంగా జంతుబలివ్వడం ఈ వేడుకల ఆచార వ్యవహార సంప్రదాయాలకు దర్పణం పడుతుంది. గాడిపట్టున జంతిబలిస్తే ఏడాది పొడవునా పశుపక్ష్యాది జీవరాసులకు ఎలాంటి రోగాలు రావనే నమ్మకం గ్రామీణుల్లో వేళ్లానుకుని ఉంది. సాంకేతికపరంగా అభివృద్ధి చెందిన ప్రాచీనకాలంనాటి ఆచార సంప్రదాయాలు కళ్లెదుటే దర్శనమిస్తున్నాయి. ఈ వేడుకలకు విందు ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. విందు అనగానే మాంసం గుర్తుస్తుంది. అమ్మవారికి జంతుబలి ద్వారా మొక్కులు తీర్చుకోవడం వేడుకలకు విశిష్టతకు అద్దంపడుతుంది. ఇలాంటి సమయంలో ఇతర ప్రాంతాలల్లో ఉన్న ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు వారివారి స్వగ్రామాలకు చేరుకుంటారు. బంధుమిత్రాదుల మధ్య వేడుకలు జరుపుకుంటారు. కానీ మూగజీవాలను బలివ్వడం చట్టరీత్యా నేరం. పైగా జీవించే హక్కు ప్రతి జీవికి ఉందటంటూ చట్టం చెబుతోంది. ఉగాది పండుగ వరకు నిర్వహించుకునే ఈ వేడుకలకు వేలాది సంఖ్య మూగజీవాల తలలు ఎగిరిపడతాయి. గురజాడ అప్పారావు చెప్పిన సూక్తి ప్రకారం తిండి కలిగితే కండ గలదు కండ కలిగిన వాడే మనిషోయ్ అన్నారు.

మాంసపు కృత్తుల్లో ఎక్కువ పోషకాలు ఉంటాయి. అందుకే ఎక్కువ మంది ప్రజలు మాంసాహారాన్ని కోరుకుంటారు. ప్రభుత్వాలు కూడా మూగజీవాల పెంపకం కోసం ప్రత్యేకించి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది. వీటి పెంపకం కోసం వివిధ బ్యాంక్‌లు కూడా రుణాలను అందిస్తాయి. తరచూ వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే ఈ రోజుల్లో ఎక్కువ ఖర్చుతో కూడిన ఈ వేడుకలు సామాన్యులకు తలకుమించిన భారమవుతుందని గ్రామీణులు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంమీద శివరాత్రి పర్వదినం అనంతరం మొదలయ్యే ఈ వేడుకలు ఉగాది పండుగతో ముగుస్తాయి. ఏది ఏమైనా పల్లెటూళ్లు తిరుణాళ్లకు సిద్ధమవుతున్నాయని చెప్పడంలో సందేహంలేదు.

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలను కూడా నేర్పించా లని, తల్లిదం డ్రులు తమ పిల్లలకు బాధ్యతగా మంచి చెడులు తెలియ చెప్పాలని జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టరుల్ అధికారులు పాఠశాలలోని విద్యార్థుల సమస్యలను గుర్తించాలని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే చర్యలు తీసుకోవాలని, డ్రాప్ అవుట్ అయిన పిల్లలను వెంటనే గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 18 సంవత్సరాలు లోపు ఉన్న విద్యార్థినీ (ఆడపిల్లల) తల్లిదండ్రుల నుండి తమ పిల్లలకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు 18 సంవత్సరాలు దాటిన తరువాతనే వివాహం చేయగలమని లేఖను వ్రాయించుకోవాలని చెప్పారు. ఎక్కడైనా బాల్య వివాహానికి (18 సంవత్సరాలు లోపు ఉన్న బాలిక) పాల్పడితే, బలవంతపు వివాహానికి పాల్పడితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. 10 వ తరగతిలో 100కు 100 శాతం ఉత్తీర్ణతను సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశ్వాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తిరుపతి చిత్తూరు జిల్లాల పరిధిలో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యులు పాకా సురేష్ కుమార్ సూచించారు. మండలి బోర్డు రాష్ట్ర సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో తిరుపతి కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. తొలిసారిగా కార్యాలయానికి విచ్చేసిన పాక సురేష్ కుమార్‌కు పర్యావరణ ఇంజనీర్ నరేంద్రబాబు స్వాగతం పలికి పుష్పగిత్యం అందించి సత్కరించారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న పరిశ్రమల స్థితిగతులపై పాకా సురేష్ కుమార్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధం గా శ్రీ సిటీలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలతపై సాధ్యాసాధ్యాల కొన్ని అంశాలపై ఆరా తీశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పరిశ్రమలు విరివిగా ఉన్న కారణంగా అక్కడ కాలుష్య నియంత్రణ అధికారుల పర్యవేక్షణ, పనితీరు, అవలంబిస్తున్న పద్ధతులు వంటి వాటిపై తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అందరికీ అనుకూలంగా వ్యక్త జలాల శుద్ధికరణ ప్లాంట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ప్రాంతీయ కార్యాలయంలోని కాలుష్య నియంత్రణ ల్యాబ్ ను పరిశీలించారు. అనంతరం శ్రీ సిటీలో ఉన్న పరిశ్రమల పనితీరు, కొత్తగా ఏర్పాటు చేయనున్న పరిశ్రమల వంటి అంశాలపై నేరుగా తెలుసుకునేందుకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో కలిసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మదన్మోహన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, సైంటిస్ట్ సుధాకర్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

రాంగోపాల్‌రెడ్డిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఓటర్లు మార్చి 13 తేదిన జరుగబోయె పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల యం.యల్.సి. ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీ బలపరచిన అభ్యర్థి భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి ఓటు వేసే గెలిపించాలని వైయస్ఆర్ జిల్లా యన్జిఓల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యస్ మునెయ్య పేర్కొన్నారు. మంగళవారం వైయస్ ఆర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థికి ప్రచారం చేసే నాయకులకు నైతిక హక్కు లేదని బల్లగుద్ది చెప్పి చెప్పుతున్నాము. ఉద్యోగులకు, ఉపాధ్యాయకులకు, పెనర్లకు ప్రస్తుత ప్రభుత్వం తీరని నష్టం, అవమానలమ గురి చేసింది. ఉద్యోగుల, ఉద్యోగ సంఘ నాయకుల, ఉపాధ్యాయుల సంఘ నాయకులకు వాక్ స్వాతంత్ర్యాన్ని అనిచివేసింది. హౌస్ అరెస్టులు కూడా చేసింది. 10వ పి.ఆర్.సిలో తెలుగుదేశం ప్రభుత్వములో చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా 43% పి.ఆర్.సి. ఇచ్చి ఉద్యోగులు, ఉపాధ్యాయుల, పెనర్లను ఆదుకొన్నారు. అనుభవిస్తున్న రాయితీలను యాధాతందంగా కొనసాగించారు. 11వ పి.ఆర్.సిలో ప్రస్తుత ప్రభుత్వ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ 27శాతం ఇంటీరియం రిలీఫ్ ఇస్తూ 23శాతానికి కుదించి పి.ఆర్.సి ఇచ్చి తీరని నష్టం చేశారు. అంతటితో ఆగలేదు, హెచ్.ఆర్.ఎస్. స్లాబ్లు 30నుండి 20శాతాకి, 20 శాతం నుండీ 15 శాతం నుండి 12 శాతానికి కోత విధించి ఉద్యోగులను నష్టపరిచారు. పెన్షర్ల విషయానికి వస్తే క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ను 10శాతం నుండి 7శాతానికి 15 శాతం నుండి 12శాతానికి కుదించారన్నారు.

ప్రకాష్‌నగర్‌లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు రూరల్ మండల పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ఇదేం ఖర్మ కార్యక్రమంలో 28వ రోజు టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్‌తో మన రాష్ట్రం వెనక్కు వెళ్లిందని అన్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అపద్ధపు వాగ్దానాలు చెప్పి వైకాపా అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రొద్దుటూరులో అవినీతి పెరిగిపోయిందని, మట్కా క్రికెట్ బెట్టింగ్, జూదం లాంటివి ఎక్కువ అయ్యాయని అన్నారు. రోజుకొక ప్రజా విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని అన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగ, జే-ట్యాక్స్ భయంతో కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, ఇల్లూరు శ్రీనివాసులు, ఫక్కీరయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, టీఎన్‌టీయూసీ పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వైఎస్ఆర్ కడప జిల్లా



సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : మీకు ఆన్ లైన్ షాపింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పేర తో మీకు ఇంటికి ఏదైన కొరియర్ పోస్ట్ వచ్చి మీ ఫోన్ నంబర్ లక్కీ డ్రా లో ఎంపిక అయ్యింది, మీరు బహుమతిగా ఒక కారు గెలుచుకున్నారు అని వచ్చిందా ! మీరు దానిని నమ్మి అందులో ఉన్న హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదిస్తున్నారా అయితే మీరు సైబర్ నేరగాళ్ల బారిన పడే అవకాశం ఉంది....అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి అన్బురాజన్ సూచించారు. మంగళవారం ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఈ తరహా మోసాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, బాధితులెవరైనా ఉంటే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్.పి తెలిపారు. మొబైల్‌కు వచ్చే అపరిచితుల మెసేజ్ లను, లింకులను క్లిక్ చేయవద్దని జిల్లా ఎస్.పి సూచించారు. బ్యాంక్ ఖాతాతో పాటు ఇతర విలువైన వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరితో షేర్ చేయవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఇటీవలి కాలంలో చేస్తున్న మోసాలపట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఆకట్టుకున్న హనుమాన్ చాలీసా తత్వాలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నైమిశారణ్యం పీఠాధిపతి, హిందూ ధార్మిక సేవా సమితి అధ్యక్షులు బాలబ్రహ్మానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హనుమాన్ చాలీసా తత్వాలు భక్తులను ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా గండిక్షేత్రా నికి విచ్చేసిన బాలబ్రహ్మానంద స్వామీజికి ఆలయ అధికారులు, అర్చకులు, పాలక మండలి సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామీజికి వీరాంజనేయ స్వామి వారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఈవో ముకుందరెడ్డి, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, వేద పారాయణదార్ రామ్మోహన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: డిఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్రిలిమినరీ రాత పరీక్షలల్లో అర్హత సాధించి కానిస్టేబుల్ లేదా ఎస్ఐ ఉద్యోగం పొందాల నుకునే వారు పులివెందుల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి ప్రారంభమైన ఈవెంట్స్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. శిక్షణలో భాగంగా 1600, 100మీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్‌లలో ఉచిత శిక్షణ ఇస్తారన్నారు. ఇవ్వబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు పార్నపల్లి రోడ్డులోని శ్రీ.మహాలక్ష్మి పర్టిలైజర్స్ యాజమాన్యం యజమాని సెల్ నెం 996318 5756 ద్వారా సంప్రదించాలని కోరారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని మెయిన్ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు గేయాలు, పద్యాలను ఆలపించి ఆకట్టుకున్నారు. వివిధ రకాల సాంప్రదాయ వేషధారణలో తెలుగుదనం ఉట్టిపడేలా చిన్నారులు కనువిందు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి మాట్లాడుతూ సామాజికంగా ఎంతటి ఉన్నత స్థాయికి వెళ్లినప్పటికీ మాతృభాషను, మాతృ భూమిని మరువరాదని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, లీలావతమ్మ, విద్యార్థులు ల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డికి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని నబికోట, కాగితాలపెంట, శివాలయం వీధిలో ఇంటింటా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి మద్దతుగా మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు చెమ్ముమియాపేట మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి (బుజ్జి) విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్వ వైభవం పరిపాలన వస్తుందని ప్రతి ఓటరుకు వివరించారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్దుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాజా, జన, పొట్ట శివ, బీసీ సంఘం కార్యదర్శి రాజంపేట, శివరామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప పట్టణం మరియాపురంలోని సెయింట్ జోసెఫ్ బాలుర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 380 మందికి పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ఎల్. ప్రసాదరెడ్డి విద్యార్థులకు అందజేశారు. వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎఫ్.సి.యన్. చేస్తున్న సేవలను విద్యార్థుల కు వివరించారు. వాటిలో భాగంగానే విద్యార్థులను ప్రోత్సహిం చాలనే ఉద్దేశంతో దుస్తుల పంపిణీ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్. ఫాదర్. మరియన్న, హెడ్మాస్టర్ ప్రసాదరావు తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయు లు విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పైప్ లైన్‌కు మరమ్మతులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు సాయిబాబా గుడి సమీపంలో రోడ్డు విస్తరణ మరమ్మత్తు పనుల నేపథ్యంలో మెయిన్ పైప్ లైన్ పగిలిపోవడంతో ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదు అనే ఉద్దేశంతో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ వెంటనే తన సొంత నిధులతో పైప్ లైన్ మరమ్మతులు చేపట్టారు. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల పరిధిలో ఉన్నటువంటి మెయిన్ మోటర్ కాలిపోవడంతో ఐదువీదులలో నివసిస్తున్న ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయింది. వెంటనే మోటర్ మరమ్మతులు చేపట్టి సమస్యలు పరిష్కరించారు. దీంతో ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

మాతృభాషను కాపాడుకుందాం

విశాలాంధ్ర-కడప వైవీయూ : మాతృ భాషను బతికించుకుంటే సంస్కృతి నిత్యము విలసిల్లుతుందని యోగివేమన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ హ్యుమానిటీస్ డీన్ ఆచార్య తప్పట రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖ విభాగాధిపతి ఆచార్య జి పార్వతి అధ్యక్షతన "అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం" ఆర్ట్స్ బ్లాక్‌లోని సెమినార్ హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అచ్చులతో అంతమయ్యే భాష ఒక్క తెలుగు మాత్రమేనని, విదేశీయులు మెచ్చిన సుందర తెలుగు మన భాష అని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం- 2020 ప్రకారం ఉన్నత విద్యాసంస్థల్లో స్థానిక భాషల్లోనే బోధన చేయాలని యూజీసీ నిర్ణయం తీసుకోవడం స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుభాష ఔన్నత్యాన్ని చాటిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడన్నారు. తెలుగు శాఖ ఆచార్యులు, వైవియు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాతృభాషా దినోత్సవ చారిత్రక నేపథ్యం గురించి కల్పించారు. మాతృభాష గొప్పతనం గురించి పద్యాలు అర్థ తాత్పర్యాలతో వివరించారు. తెలుగు శాఖ సహా ఆచార్యులు డాక్టర్ ఎంఎం వినోదిని మాట్లాడుతూ మాతృభాషను ప్రేమించి గౌరవించడం ద్వారా భాషను పరిరక్షించిన వారమవుతామన్నారు. తెలుగుశాఖ అధిపతి ఆచార్య జి. పార్వతి మాట్లాడుతూ మాతృభాషను మాట్లాడుతూనే కొత్త భాషలను నేర్చుకుందాం అవకాశాలను అందుకుందాం అంటూ సూచన చేశారు. జర్నలిజం శాఖ అధ్యాప కులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు మాట్లాడుతూ భాషను రక్షించుకుంటే కళలు, కళారూపాలు, సంస్కృతి, సాహిత్యాన్ని పరిరక్షించుకున్నట్లేనన్నారు. స్కాలర్లు పవన్ కుమార్ రెడ్డి, సందీప్ కుమార్, వెంకటయ్య, విద్యార్థులు జేబీ ఉల్లా, మాధురి తెలుగు భాష గొప్పదనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. టి.మోజెస్, పి.చిట్టిబాబు, డా.వై హరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ఇంటింటికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకంతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు మండలంలోని కొత్తపల్లె పంచాయతీలోని కానపల్లె గ్రామంలో 207వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుంటూ జగనన్నా ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్దిపొందిన ప్రజలతో మాట్లాడారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడు తూ అన్ని వర్గాల ప్రజలకు కులమతాలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ఘనత తమ వైకాపా ప్రభుత్వందే అన్నారు. రాబోవు ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు సిఫా ర్సులు చేసిన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందే వని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, కొత్తపల్లె పంచాయతీ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఎగువ భద్రను వ్యతిరేకిద్దాం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ఎగువభద్రను వ్యతిరేకిద్దాం - నికర జలాలనను కాపాడుకుందాం అన్న నినాదం పేరిట రాయసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు సీమకృష్ణ, ఓబులరెడ్డి, నాగభూషణం సంతోష్‌ల ఆధ్వర్యంలో మంగళవారం పులివెందుల పట్టణంలో కరపత్రాలను విడుదలచేశారు. ఈ నినాదంలో రాయలసీమ ప్రజాప్రదర్శనను విజయవంతం చేద్దాం అంటూ వారు పిలుపునిచ్చా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి వచ్చే ప్రజా సంఘాల, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో రాయల సీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో తుంగభద్ర పై ఆధారపడి కొనసాగుతున్న హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి, ఆర్డిఎస్, కే.సి కాలువల "నికర జలాల పరిరక్షణ" కోసం రాజోలి బండ నుంచి రిక్రియేషన్ క్లబ్ గ్రౌండ్ ఆదోని వరుకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాదయాత్రతో ముగిసి రిక్రియేషన్ మైదానంలో రాయలసీమ ప్రజాప్రదర్శన నిర్వహిస్తారన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తే రాయలసీమ ఏడారిగా మారుతుందన్నారు. రాయలసీమలో సాగునీరు త్రాగునీరు కూడ ఉండదన్నారు. అన్ని పార్టీలు కలిసోచ్చి అప్పర్ భద్రను వ్యతిరేకిద్దామని పిలుపు నిచ్చారు. కార్ర్యక్రమంలో గోపాల్,హరినాయుడు, బజారి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ ఆగడాలకు కళ్ళెం వేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ వి.యస్. అమీర్‌బాబు మీడియా సమావేశంలో మాట్లాడు తూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతావుంది... నిన్నటి దినం క్రిష్ణా జిల్లా గన్నవరం టీడీపీ ఆఫీస్‌పైకి వైస్సార్సీపీ గుండాలు వెళ్లి ఆఫీస్‌లోని ఫర్నిచర్ ధ్వంసం చేసి, బయటఉన్న కారును కాల్చడం చాలా దుర్మార్గం. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు న్నామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిమీదికి దాడి చేయడాని కి వెళ్లడం, ఇది ప్రజాస్వామ్యమా, వైసీపీ సర్కార్‌లో ప్రజాస్వామ్యం మంట కలిసి పోయింది. ఇన్ని అరాచకాలు, దుర్మార్గాలు చేస్తున్నా పోలీస్‌లు నిమ్మకు నీరెత్తినట్లు అధికార పార్టీ కొమ్ము కాయడం చాలా బాధాకరమన్నారు. వెంటనే గన్నవరం టీడీపీ పార్టీ ఆఫీస్‌పై దాడి చేసి, కార్లను తగలపెట్టిన వారిని ఈ ఘటనకు ప్రధానకారకుడైన ఎంఎల్‌ఏ వంశీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టి సేల్ ప్రధాన కార్యధర్శి సి.యస్. నాసర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయాలపై దాడులకు పాల్పడడం దారుణం

విశాలాంధ్ర-బద్వేల్ : రాష్ట్రంలో అధికార వైసీపీ పార్టీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై దాడులకు తెగబడడం దారుణమని అధికార పార్టీ అరాచక పాలనకు నిదర్శనం అని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ భాషా పేర్కొన్నారు. మంగళవారం సిద్ధవటం రోడ్‌లోని మసీదు రూములలో ఉన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గన్నవరం ఎమ్మెల్యే వంశి అనుచరులు తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై సోమవారం దాడులు జరిపి ఆలయం ఆవరణలో ఉన్న కార్లను తగలబెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు తమ కార్యకర్తలను రెచ్చగొట్టి టిడిపి కార్యాలయాలపై దాడులకు పురిగొల్పి టిడిపి నాయకులను కార్యకర్తలను భయ భ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తున్నారని ఇటువంటి దాడులకు ఎవరు భయపడరన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసిపి నాయకుల ఆగడాలను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఎన్నికలలో ఓటు ద్వారానే సమాధానం చెప్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి జిల్లా రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెం ఎల్లారెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వాల్తాటి దానం, సుబ్బారెడ్డి, మోష, మారయ్య పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా విజయా హోమ్స్ పరిధిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రవీంద్రారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి,వైస్ చైర్మన్ హఫీజ్ , రసూల్, కొండల రావు, కోడి రమణ, పార్నపల్లి కిషోర్, లక్ష్మి భార్గవి , రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ చంద్రమౌళి, సిద్దయ్య, చంద్రమౌళి, సంపత్, డానియల్, ఆకుల సుభాష్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో వైసిపి ఉన్మాదులు: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు అసహ్యించుకుంటూ టిడిపికి వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీకి వెన్నులో వణుకు పుడుతూ ఉన్మాదుల్లా మారి టిడిపి కార్యాలయాలపై, కార్యకర్తలపై దాడులు చేసి విధ్వంసాన్ని సృష్టించడం అత్యంత దారుణమని గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసీపీ అరాచక శక్తులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. టిడిపి కార్యాలయంపై దాడి చేసి, వాహనాలను దగ్ధం చేసి, టిడిపి నాయకులపై వైసిపి అరాచక శక్తులు చేసిన దాడి చూస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవనేది స్పష్టమవుతుందన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు వైసీపీ తొత్తుల్ల వ్యవహరించడం ప్రజాస్వామికమ న్నారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై జరిగిన దాడిని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని, వెంటనే గవర్నర్ జోక్యం చేసుకొని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విస్తృతంగా ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆమ్‌ఆద్మీ పార్టీ కడప నగరంలో పాతబస్టాండ్ మంగళవారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సాజిత్ హుసేన్ ఆధ్వర్యంలో విస్తృతంగా సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోరుకునే ప్రజాసంఘాల నాయకులు స్వచ్ఛంద సేవ నాయకులు అవినీతి వ్యతిరేకవాదులు యువతి యువకులు ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతం కోసం స్వచ్ఛంతంగా ముందుకువారాలి ఢిల్లీ తరహా అవినీతి రహితపాలన ప్రజలకు మెరుగైన వైద్యం మెరుగైన విద్య తాగునీరు, సాగునీరు ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న ఆప్ అధినేత ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వాన్ని ఆంధ్రప్రదేశ్ లోను అమలు చేసేందుకు ప్రతిఒక్కరూ టోల్ ఫ్రీ నెంబర్ 18004197874కి కాల్ చేసి సభ్యత్వం నమోదు చేయించుకొని రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజల భవిష్యత్తుని కాపాడేందుకు ఆమాద్మీ పార్టీని బలోపేతం చేసే దిశగా సభ్యత్వం నమోదుకు ప్రజలు ముందడుగు వేయాలని సాజిత్ హుసేన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫైజా దస్తగిరి, యూత్ విగ్, ఆరిఫ్, వేంకటరెడ్డి, రాంచంద్రడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు 100 మందికి పోరు మామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు .వీటిని సంస్థ ప్రతినిధి ఎల్. ప్రసాదరెడ్డి ద్వారా మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు సంవత్సరం ఈ విధంగా వృద్దులు మరియు విద్యార్థులకు పదివేల మందికి దుస్తులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రబాబు ఉపాధ్యాయులు దాదా పీర్ ,తిరుపేలయ్య, కొండయ్య,సురేష్ తదితరులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డిని వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్ ఆర్‌సీపీ అధిష్టానం ప్రకటిం చింది. పార్టీ అధిష్టానం మేరకు స్థానిక సంస్థల కోటా నుంచి పోటీ చేయనున్న రామ సుబ్బారెడ్డి. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వీరిరువురు కలిసి సోమవారం తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసంలో సీఎం జగన్‌ను కలిశారు. వీరిద్దరిని ఉద్దేశించి సీఎం జగన్ రానున్న ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. రామసుబ్బారెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి జమ్మలమడుగు శాసనసభ స్థానానికి ఎమ్మెల్యేగా పోటీ చేసి 1994, 1999 రెండు పర్యాయాలు గెలుపొందారు. అనంతరం నందమూరి తారకరామారావు ప్రభుత్వంలోని మంత్రి వర్గంలో అటవీ శాఖ మంత్రిగా పనిచేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోని కూడా గృహ నిర్మాణశాఖ మంత్రిగా కూడా పనిచేశారు. 2016లో ప్రభుత్వ విప్‌గా కూడా పని చేశారు. 2019లో జరిగిన సాధారణ ఎన్నికలలో ప్రస్తుత జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. అనంతరం వైసీపీ అధికారంలో వచ్చినప్పటి నుంచి సీఎం వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై 2020లో టీడీపీ నుంచి వైసీపీలోకి మారారు. వైసీపీలో చేరిన రామసుబ్బారెడ్డికి సీఎం ఇచ్చిన హామీ మేరకు సీఎంజగన్ ఎమ్మెల్సీగా రామ సుబ్బారెడ్డికి అవకాశం కల్పించారు. ప్రతిపక్ష టీడీపీ స్థానిక సంస్థల అభ్యర్థిత్వా నికి ఎవరి పేరును ప్రకటించకపోవడంతో రామసుబ్బారెడ్డి గెలుపు ఏకగ్రీవమయ్యే అవకాశం కనిపిస్తోంది. దీంతో రామసుబ్బారెడ్డి వర్గీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్సీ గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలోనే ముడమాల పరిధిలో ఉన్న బాలమ్మ వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. వైఎస్ఆర్సిపి ప్రజా నాయకుడు బద్వేల్, శాసనమండలి ఎమ్మెల్సీ, డిసి గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు బాలమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు ఫలాలు అన్నదానం అమగం పల్లె, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, పుల్లల చెరువు, ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ అయ్యపు సౌమ్య దీప్తి, భర్త సురేష్ ఆధ్వర్యంలో భారీ కేకు కట్, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి జన్మదిన వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారిమఠం, మండల మండల అధ్యక్షులు, చిలేకాంపల్లె వీర నారాయణరెడ్డి హాజరై భారీ కేకులు కట్ చేసి వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అమగంపల్లి విచారణ గురువులు ఫాదర్ దేవరాజ్, బాలమ్మ సత్రం, కమిటీ సభ్యులు సిస్టర్ రేసమ్మ కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజానాయకునిగా ప్రజల్లో మంచి మచ్చలేని నాయకునిగా నియోజకవర్గంలో పేరు ప్రఖ్యాతలు సాధించారన్నారు. అలాంటి నాయకుని జన్మదినంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ పీరల్ల, పలుగురాళ్లపల్లె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉప సర్పంచ్, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, సింహారెడ్డి వైకాపా నాయకులు గోవింద్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు మాతృభాష ప్రాముఖ్యతను తెలపాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థ లోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రైమరీ స్కూల్‌లో మాతృ భాష దినోత్సవం జరిగింది. ఈ సదర్భంగా స్కూల్ హెడ్ టీచర్ మరియూ ఎస్టీయు జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్. నజీబుల్లా మాట్లాడుతూ పిల్లలు మాతృభాషలో బాగా నేర్చుకుంటారు. పాఠశాలలో ప్రాథమిక భాష బోధనా భాష కానటువంటి పిల్లలు పాఠశాల నుండి నిష్క్రమించే లేదా ప్రారంభ తరగతుల్లో విఫలమ య్యే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాల అంతటా అక్షరాస్యత అభ్యాసానికి పిల్లల మొదటి భాష సరైన భాష అని పరిశోధనలో తేలింది అన్నారు. మాతృ భాషలోనే బోధిస్తే పిల్లలు మెరుగ్గా ఉంటారని టైమ్స్ ఆఫ్ ఇండియా సర్వేలో తేలింది అన్నారు. అందుకే పిల్లలను మాతృ భాషలోనే మాట్లాడాలి, వారికి మాతృభాష ప్రాముఖ్యతను, మాతృభాష గొప్పతనాన్ని వివరించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సెక్రెటరీ రాజేశ్వరి, వార్డ్ వలంటీర్ అమృత, సలీమ, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో వెలసిన రంగనాథస్వామి కూరగాయల మార్కెట్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని హిందూ ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసిద్ధ రంగనాథ స్వామి దేవాలయం మధ్యరంగంగా ప్రాధాన్యత కలిగి ఎప్పటినుంచో ఈ దేవాలయం ఎదురుగా ఉన్నటువంటి కూరగా యల మార్కెట్ పేరు రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్‌గా నామకరణం చేశారన్నారు. ఇటీవల కాలంలో ఈ పేరును పులివెందుల మున్సిపాలిటీ అధికారులు వైయస్సార్ కూరగాయల మార్కెట్ గా పేరు మార్చా రన్నారు. ఈ పేరును మార్చడం పట్ల హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నా యని, అందులో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు పులివెందులలోని మున్సిపల్ ఆఫీసు ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సమస్త హిందూ బంధువులు అందరూ కూడా సంఘటితంగా కలిసి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

శనగలకు కనీస మద్దతు ధర

విశాలాంధ్ర-లింగాల: రైతులు పండించిన శనగలకు కనీసం మద్దతు ధర కల్పిస్తామని వ్యవ సాయశాఖ ఏడీ అశోక్‌రెడ్డి అన్నారు. లింగాల సహకార సంఘంలో మంగళవారం డిసిఎమ్ఎస్ ద్వారా శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో శనగల ధర తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వం డిసిఎమ్ఎస్ ద్వారా క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.5335లు చొప్పున రైతులకు చెల్లించి కొనుగోలు చేస్తామన్నా రు. శనగలు పండించిన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి వారి పేర్లను రిజిస్ట్రర్ చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో డిసిఎమ్ఎస్ మేనేజరు నరసింహారెడ్డి, తహశీల్దార్ శేషారెడ్డి, ఏవో రమేష్, డీలరు శివప్రసాద్‌రెడ్డి, వీఆర్వో వెంకటనారాయణ, సిబ్బంది ఆల్గొన్నారు.

ఏఐసిసి ప్రతినిధిగా తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఎఐసిసి ప్రతినిధిగా డాక్టర్ తులసిరెడ్డి నియమితులయ్యారు. అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ దేశవ్యాప్తంగా మంగళవారం ప్రతినిధుల జాబితాను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి మొత్తం 45 మంది నాయకులకు ప్రతినిధులు గా అవకాశం కల్పించారు. వీరితో పాటు 20 మందిని కో ఆప్షన్ సభ్యులుగా కూడా ఎంపిక చేసింది. ఎఐసిసి ప్రతినిధులుగా కడప జిల్లా నుంచి ఎంపికైన వారిలో తులసిరెడ్డి, కమలమ్మ, గుండ్లకుంట శ్రీరాములు ఉన్నారు. వీరి ఎంపిక పట్ల జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేశారు.

భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీడీపీ తరపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఒంటిమిట్ట మండల టీడీపీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మార్నింగ్‌వాక్‌లో రాజంపేట టీడీపీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఒంటి మిట్టలో పర్యటిస్తున్నారు. కావున ఒంటిమిట్ట టీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర పార్లమెంటు అసెంబ్లీ పతాధికారులు, క్లస్టర్ మరియు బూత్ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ, మండల కమిటీ సభ్యు లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



భక్తులతో కిక్కిరిసిన గంగమ్మ జాతర

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మండలంలోని అనంత పురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లి మంగళ వారం భక్తులతో జాతర కిక్కిరిసింది వేకువ జామునే చాగలగట్టపల్లి అమ్మవారు ఏదు గంటలకు గంగమ్మ జాతర కు చేరుకున్నారు ఈ మేరకు రామయ్య వంశీ యులు సిద్దల ప్రసాదం అమ్మవారికి సమర్పించారు .అలాగే గౌడ్ వంశీయులు అమ్మవారికి తాటికల్లు సమర్పించారు .దీంతో జాతర మొదలైంది అమ్మవారు ముంగిట సంతానం కోసం వరపడిన మహిళలకు సిద్దల ప్రసాదం సమర్పిం చారు .జాతర లో భక్తజనం పోటెత్తింది జాతర ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది అమ్మవారి దర్శనాల కోసం భక్తులు లక్షల సంఖ్యలో ఎగబడ్డారు అమ్మ వారికి కడప మేయర్ సురేష్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించారు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఎంపీపీ మద్దిరేవల సుదర్శన్ రెడ్డి పూర్ణకుంభం తో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు గంగమ్మ జాతరలో పెండింగ్లో ఉన్న రాజగోపురం ప్రత్యేక గదులు ఏర్పాటు చేస్తామని వారన్నారు. మానవతా వారి ఆధ్వర్యంలో మజ్జిగ నీళ్లు ప్యాకెట్లను సరఫరా చేశారు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలి

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలోని అధికారులు అందరూ ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎం సిసి) నిబంధనలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన రోజు నుంచీ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రభుత్వ కార్యాలయాలలో బ్యానర్లు, ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఓటర్లను ప్రభావితం చేసే ఎటువంటి పోస్టర్లు ఉండకూడదన్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను, సూచనలను తప్పక పాటించాలన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని పనిచేయాల న్నారు. మార్చి 13వ తేదీన జరగనున్న ఎన్నికల కోసం జిల్లాలోని పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు ఉండేటట్టు చూడాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు పోలింగ్ నెంబరు తప్పక రాయాలన్నారు. బ్యాలెట్ బాక్సులు అవసరం మేరకు సిద్ధంగా ఉంచుకోని పోలింగ్ మెటీరియల్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధన లకు విరుద్ధంగా వివిధ పార్టీల అభ్యర్థులు కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించకూడదన్నారు. రాజకీయ ప్రకటనల ద్వారా కుల, మతపరమైన అభ్యర్థనలు చేయకూడదన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయా లు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పట్టబదులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాల న్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇసుక కొరత లేకుండా చూడాలి: కలెక్టర్: జిల్లాలో ఇసుక కొరత లేకుండా చూడాలని కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గిరీష తన ఛాంబర్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో జిల్లాలో ఇసుక లభ్యత మరియు వివిధ ఇసుక రీచ్లపై జిల్లా స్థాయి ఇసుక కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డిమాండ్కు అనుగుణంగా ఎటువంటి కొరత లేకుండా ఇసుకను సరఫరా చేయాలని కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులకు సూచించారు. మంగంపేట, పీలేరు, టంగటూరు తదితర ఇసుక రీచ్లలో సరిపడా ఇసుక అందుబాటులో ఉందని కమిటీ కలెక్టర్కు నివేదించి ంది. గంగాపురం ఇసుక రీచ్కు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఆమోదం తెలిపిం ది. తవ్విన మరియు రవాణా చేయబడిన పరిమాణంపై కాలానుగుణ నివేదికను పవర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పించాలనే నిర్ణయాన్ని కమిటీ ఆమోదించింది. పింఛా జలాశయం లోని పూడికతీత పనులను వేగవం తం చేయాలని కలెక్టర్ అధికారులను సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎర్రదండు

విశాలాంధ్ర-చిట్వేలి : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పెనగలూరు మండలంలో ఎర్రదండు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నేపథ్యం గల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కత్తి నర్సింహారెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోతుల నాగరాజుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పెనగలూరు మండలంలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే గ్రాడ్యుయేట్ అభ్యర్థులను కలిసి వారికి కరపత్రాలు పంపిణీ చేసి మొదటి ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.శివరామకృష్ణదేవరా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కో కన్వీనర్ సరోజనమ్మ సిపిఐ మండల కార్యదర్శి సెల్వ కుమార్ పాల్గొన్నారు.

తల్లి బిడ్డ లు అదృశ్యం- పోలీసుల ఫిర్యాదు

విశాలాంధ్ర-రామసముద్రం: తల్లి బిడ్డలు అదృశ్యంపై మంగళవారం రామ సముద్రం పోలీసుల కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు మండలంలోని అరికెల పంచాయతీ దాసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మునిస్వామి రెడ్డి కుమారుడు జయరాం రెడ్డి భార్య సరళ కుమార్తె సుచిత్ర కుమారుడు రోహిత్ గడచిన సోమవారం మధ్యాహ్నం 12గంటల 30 నిమిషాలకు పుంగనూరు లోని ప్రైవేటు ఆసుపత్రికి అనారోగ్యం వల్ల చికిత్స కోసం వెళ్తున్నట్లు చెప్పి వెళ్లినారని ఫిర్యాదులో పేర్కొన్నారు అయితే ఎంతవరకు భార్యాబిడ్డలు ఇంటికి రాకపోవడంతో గ్రామం మొత్తం వెతికినట్లు తెలిపారు ఈ మేరకు భర్త జయరామిరెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు రాజంపేట డిఎస్పి ఆధ్వర్యంలో స్థానిక సీఐ విశ్వనాథరెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ వాహన తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం కడప రేణిగుంట జాతీయ రహదారిపై కోడూరు టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భం గా రహదారిన వెళ్లే వాహనాలను నిలిపి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ ను తనిఖీ చేసి లేనివారికి జరిమానా విధించారు. వాహనం నడిపే ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచించారు.అతివేగం ప్రమాదకరం నిదానంగా వెళ్లాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి డ్రైవింగ్ చేయాలన్నారు. మోటార్ బైక్ నడిపే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. కానిస్టేబుల్ ఆకేఫ్, హోంగార్డు పులెల రవి తదితరులు ఎస్ఐ వెంట వాహన తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుర్తులేని వ్యక్తులు మామిడి తోట కంచకు నిప్పు



విశాలాంధ్ర-రామాపురం : మండలం లోని చిట్లూరు పంచా యితీ హరిజన వాడకు చెందిన రైతు సగినాల నాగమ్మ .సగినల వీర నాగయ్యలకు సంబం ధించిన చిట్లూరు పొలం సర్వేనెంబర్ 759 లో 1.2. లెటర్ లో6-00 ఎకరములలో సాగు చేసిన మామిడి తోట. టేకు. కంచకు గుర్తు తెలి యని వ్యక్తులు మంగళవారం నిప్పంటించారని రామా పురం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నారు. కంచకు నిప్పు పెట్టడంతో సుమారు కంచి తోపాటుగా మోటారు. టేకు. మామిడి చెట్లు కాలిపోయినట్లు ఫిర్యాదుల పేర్కొన్నట్టు వారు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలు గా మామిడి చెట్లను ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్నామని రైతులు వాపోయారు. తోట చుట్టూ దట్టంగా వేసిన కంచ పూర్తిగా ఖాళీ ఇరువైపులా చెట్లు కాలిపోవడం మరి కొన్ని చెట్లు పొగ తగిలి సెగ తగిలితే పనికిరాకుండా పోయాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గంగమ్మ జాతర సందర్భంగా తన ఇంటి వద్ద పనులు చూసుకుంటూ ఉన్నామని గుర్తిలేని వ్యక్తులు చెట్లకు నిప్పంటించాలని వాళ్ళు వాపోయారు సమంత అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. సుమారు లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్టు బాధ్యతలు తెలిపారు.

టీడీపీ కార్యాలయంపై దాడి దుర్మార్గం : నల్లారి

విశాలాంధ్ర-పీలేరు : కృష్ణా జిల్లా గన్నవరంలో వల్లభనేని వంశీ వైసీపీ వర్గీయులు టీడీపీ కార్యా లయంలో జొరబడి ఫర్నిచర్, కంప్యూటర్,లు ధ్వంసం చేసి, బ్యానర్లు చింపి పెట్రోలు పోసి కార్లకు నిప్పంటిచి, కత్తులతో వీరంగం సృష్టించిన వైకాపా గుండాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసమే రౌడీ మూకలు రెచ్చిపోతూ, మహిళలు అని చూడ కుండా కొట్టి గాయ పరిచారని అన్నారు. అంత విధ్వంసం చేస్తున్న అక్కడున్న పోలీసులు రౌడీ మూకల్ని నియంత్రించకుండా ప్రేక్షకపాత్ర పోషించడం బాదాకరమన్నారు. రాజకీయాన్ని రాజకీ యంగానే ఎదుర్కోవాలి గాని దాడులకు దిగడం సిగ్గు మాలిన చర్య అన్నారు.రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలు మిమ్మల్ని, మీపార్టీని బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు.

లోకేష్ పాదయాత్ర జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-పీలేరు:పీలేరుతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి మొదటి వారంలో జరగనున్న లోకేష్ యువ గళం పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తూ రాక్షసా నందం పొందుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవడం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు.మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకు లు, కార్యకర్తలు, యువత, అనుబంధ సంఘాల అందరూ కలిసి పాదయాత్ర లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

జిల్లా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: చిత్తూర్ జిల్లా లెప్రసి అధికారి డా.రెడ్డెప్ప మంగళవారం ఏ.ఆర్.టి సెంటర్, ఐ.సి.టి.సి సెంట ర్, బ్లడ్ బాంక్ నందు కల రికార్డ్స్ లను మరియు పేషంట్ లకు అందుతున్న సేవల గురించి ఏ.పి.సాక్స్ జాయింట్ డైరెక్టర్ డా.సుబ్ర మణ్యం సంబంధిత సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్రగ్ సప్లై మేనేజ్మెంట్ మీద పేషంట్ లకు డ్రగ్స్ ఎలా ఇస్తున్నారు, డ్రగ్స్ సరిపడా స్టాక్ వస్తుందా లేదా, ఏ విధంగా ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారు సిబ్బందిని అడిగి తెలుసుకొని సంతృప్తి ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లు అమరావతి, డి.పి.ఎమ్.ఓ లు వేణుగోపాల్, శ్రీనివాసులు, ఏ.ఆర్.టి సిబ్బంది, ఐ. సి.టి.సి,టిబి సిబ్బంది ప్రభాకర్, జయకుమార్, పుల్లయ్య, దీప్తి, పురుషోత్తం, హారతి, లీలా, భరత్, సుబ్బారెడ్డి విహన్ ఔట్ రీచ్ వర్కర్ లు పాల్గొన్నారు..

ఇది ప్రజాపాలన! నియంత పాలన : టీడీపీ

విశాలాంధ్ర -కురబలకోట: గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడిచేసి కంప్యూటర్లు, ఫర్నీచర్ ధ్వంసం చేసి, ఆఫీస్ ఆవరణ%శీ%లోఉన్న వాహనాలపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టడం, కత్తులతో వీరంగం. పోలీసులను అడ్డుపెట్టుకుని, ఈ విధంగా ప్రతిపక్ష నేతలపై, తెలుగుదేశం పార్టీ కార్యాల యాలపై దాడులు జరగడం గతంలో ఎపుడైనా చుసామా.. అని డిమాండ్ చేశారు. చేశారు ఇలాంటి నియంత పోకడలను ప్రేరేపిస్తున్న వారిని, దాడికి పాల్పడిన వల్లభనేని వంశీ అనుచరులను వెంటనే అరెస్టుచేయాలని, దాడి ఘటనను పిర్యాదు చేయడానికి పోలిస్ స్టేషన్ కు వెళ్ళిన టీడిపి నాయకులను అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ దాడిని తెలుగుదేశం పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం.

టీడీపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర- మదనపల్లి రురల్: జగన్మోహన్ రెడ్డికి పరిపాలించడం చేతకాక రౌడీల ను గుండాలను ప్రోత్సహిస్తూ పాలన సాగిస్తు న్నాడని వల్లభనేని వంశీ తెలుగుదేశం పార్టీ మీద గెలిచి సొంత ప్రయోజనాలు ఆశించి వైసీపీలో చేరి తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడానికి తెగబడ్డారని భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు అయితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఊరుకోరని రమేష్ చెప్పారు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ గన్నవరంలో వైసీపీ పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలను కనుమరుగు చేయడానికి వంశీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేశాడని కార్యకర్తలు లేని సమయంలో దాడి చేసి కుర్చీలు కంప్యూటర్లు కార్లు పగలగొట్టారని ఇది పిరికిపంద చర్యని ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని ఇటువంటి దుర్మార్గపు పార్టీని గుర్తింపును రద్దు చేయాలని కోరారు. మహిళా ప్రధాన కార్యదర్శి విజయము కూడా ప్రసంగించారు ఈ కార్యక్రమంలో బీసీ ప్రధాన కార్యదర్శి తులసీధర్ నాయుడు, మాజీ కౌన్సిలర్ నీలకంఠ,పోతబోలు సుధాకర్ , మేకల రెడ్డి శేఖర్, దే వరింటి శ్రీనివాసులు నరసింహులు రమణ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రాటకొండ మధుబాబు వట్టి కొండ వెంకటేష్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కో -ఆప్షన్ మెంబర్గా అమృత్ తేజ

విశాలాంధ్ర-పీలేరు: అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కో ఆప్షన్ మెంబర్ గా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత తేజ నియమితులైనట్టు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన పీసీసీ కో ఆప్షన్ మెంబర్ అమృత్ తేజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవుల్లో నియమించిన మల్లికార్జున కార్గే, సోనియాగాంధీ ,రాహుల్ గాంధీ గమరియు గిడుగు రుద్ర రాజు , రాకేష్ రెడ్డి,జంగా గౌతం కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కృషి చేస్తామన్నారు.

మాతృభాషకు వందనం

విశాలాంధ్ర-పీలేరు : స్థానిక వి.యస్.ఎన్. సిద్ధార్థ పాఠశాలలో వి.యస్.ఎన్. సిద్ధార్థ పాఠశాల వ్యవస్థాపకుడు తెలుగు భాషాభిమాని స్వర్గీయ వడ్లమూడి శ్రీనివాసులనాయుడు స్మృత్యర్థంతో తెలుగు భాషాసమితి ఆధ్వర్యంలో నేడు అంతర్జాతీయ మాతృభాష భాషదినోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం తెలుగు భాషా సమితి అధ్యక్షతన విద్యార్థులచేత పట్టణంలోమాతృభాష నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. తరువాత మధ్యాహ్నం 2గంటలకు వి.యస్.ఎన్ సిద్ధార్థ యాజమాన్యులు మాధవి అధ్యక్షతన సభాసమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశమునకు ముఖ్య అతిథి మరియు తెలుగుభాషా సమితి అధ్యక్షులు జలకనూరి మురళీధర్ రాజు మాట్లాడుతూ మాతృభాష మధురమైనదని ,మాతృభాషలోని మాధుర్యం మరువలేనిదని, మాతృభాష పరిరక్షణలోభాగంగా బంగ్లాదేశీయులు(అప్పటి తూర్పు పాకిస్తానీయులు) చేసిన భాషా ఉద్యమానికి నివాళిగా యునెస్కో 1999 ఫిబ్రవరి 21అంతర్జాతీయ మాతృభాషాదినముగా ప్రకటించిందని,తరువాత 2000 ఫిబ్రవరి 21నుండి దీనిని ప్రపంచవ్యాప్తంగా జరుపుకొంటున్నారని అన్నారు. మురళీధర్ రాజును, అతిధులను సన్మానించా రు. వివిధ తెలుగు పద్యపోటీలు,వ్యాసరచనలు, వకృత్వపోటీలలో గెలిచిన విద్యార్థులకు తెలుగు భాషా సమితి అధ్యక్షులు మురళీధర్ రాజు, అతిధులు సీ ఎన్ ఆర్ డిగ్రీకళాశాల అధ్యాపకులు బాలాంజనేయులు మరియు సీ.ఆర్.పీ నాగరాజల చేత బహుమతులను అందించారు. ఈకార్యక్రమములో వి. యస్ ఎన్ సిద్ధార్థ పాఠశాల అధినేత్రి మాధవి, ప్రిన్సిపాల్ సురేష్, తెలుగు ఉపాధ్యా యులు ఎన్ చలపతినాయుడు, బాబు, సురేంద్ర,శైలజ,మురళీ, ప్రేమ ,సుమతీ మరియు ఇతర ఉపాధ్యాయులు,తెలుగు భాషాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుసుమకు డాక్టరేట్

విశాలాంధ్ర- మదనపల్లి : ఎస్. కుసుమ కి తమిళనాడు లోని వేలూరు లో ఉన్న విట్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. సర్టెన్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ ఈసిజి బేస్డ్ కార్డియోవాస్క్యులర్ డిసీస్ క్లాసిఫికేషన్ యూసింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ అను అంశంపై చేసిన పరిశోధనలకుగాను డాక్టరేట్ ను ప్రదా నం చేసినట్లుగా తెలిపారు. ఎస్. కుసుమ ని మిట్స్ కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ఆర్. కల్పన, అధ్యాం˘కులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

వైసీపీ నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవులలో కాపులకు మొండిచెయ్యి

విశాలాంధ్ర-సుండుపల్లె : రాయలసీమ జిల్లాలో మెజారిటీ ఓటు శాతం కలిగిన బలిజలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక్క పదవి కూడా కేటాయించకుండా చిన్న చూపు చూస్తుందని అన్నమయ్య జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షురాలు నంద్యాల రెడ్డి రాణి, రాజంపేట నియోజకవర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు గుగ్గిళ్ళ మురళి కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోస్తా పరిధిలోని గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాలలో గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్న తెలగ,కాపు సామాజికవర్గం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కరికీ కూడా కనీస అవకాశం ఇవ్వలేదు అన్నారు. తూర్పు కాపులు ఎక్కువగా ఉండే ఉత్తరాంధ్రలో కూడా ఒక్కరినీ కూడా ఎంపిక చేయకపోవడం విస్మయానికి గురి చేసిందని వైకాపా కాపు నాయకులు లోలోపల తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. సంవత్సరాలు తరబడి ఈ విధంగా అన్యాయానికి, అణచివేతకు గురువుతున్న కాపులంతా ఈసారి మరింత బలంగా మార్పు దిశగా ప్రయాణించాలనే ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయని వారు తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్రకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్ లోని ప్రభుత్వ కార్యాల యాలు, ప్రవేట్ సంస్థల్లో బిజెపి బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేం ద్రకు మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయి డు మరియు రాష్ట్ర కార్యదర్శి న్. రమేష్ నాయుడు మాట్లాడుతూ యువకుడు విద్యావంతుడు ప్రజల సమస్యలు తెలిసినవాడన్నారు. రాఘవేంద్ర ని గెలిపిస్తే శాసనమండలిలో నిరుద్యోగ సమస్యలను, ప్రజల సమస్యలను చాటి చెప్పడానికి ఎలుగెత్తి పోరాడడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యావంతులంద రూ కూడా బిజెపి బలపరిచిన అభ్యర్థిని ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగల ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర, బిజెపి పట్టణ కార్యదర్శి మాకం రవి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్, బిజెపి నాయకులు దేశ బోయిన సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతే లక్ష్యం

విశాలాంధ్ర-గాలివీడు: బీసీల అభ్యున్నతే లక్ష్యమని అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షు లు సి.మల్లికార్జున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.రామాంజులు పేర్కొన్నారు.మంగళవారం గాలివీడు మండలకేంద్రం లోని స్థానిక ఎస్కె ఫంక్షన్ హాల్లో జిల్లా నూతన కార్యవర్గ ఎంపిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా సంయుక్త కార్యదర్శిగా బుక్కపట్నం విష్ణువర్ధన్,జిల్లా కార్యదర్శిగా నవాజ్ అలీ,జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడిగా షేక్ షమీరుల్లా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.అలాగే రాజంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పులుగురు అశోక్ కుమార్,గాలివీడు మండల బీసీ సంఘం అధ్యక్షులుగా బి.వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా చిన్నకోట్ల సురేష్,కార్యదర్శిగా లక్ష్మయ్య ను ఎన్నుకున్నామన్నారు. ఎంపికైన వారందరికీ మైనార్టీ యువ నాయకులు షేక్ నిజముద్దీన్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.ఈకార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ అధ్యక్షులు అమీర్ భాష,మండల బీసీ నాయకులు మడితం రెడ్డి కుమార్,అవులకుంట శ్రీకాంత్,పండు కిషోర్,జావిద్ భాయ్,వినోద్ దేవశేకర్,చిన్నకోట్ల వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కొలేకే వైసీపీ దాడులు: టీడీపీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రంలో అరాచక వైసిపి గూండాలు, అల్లరి మూకలు రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక నీచమైన నికృష్టమైన దాడులకు పాల్పడుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం టిడిపి ప్రధాన కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించిపోయాయ న్నారు. గవర్నర్ వెంటనే స్పందించి శాంతి భద్రతలను కాపాడడానికి కృషి చేయాలన్నారు. జరిగిన దాడులపై సిట్టింగ్ జడ్జి తో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైసీపీ విధ్వంసాలకు తెగబడ్డారని విమర్శించారు. గన్నవరం టిడిపి కార్యాలయంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి ఫర్నిచర్ ను ధ్వంసం చేసి, వాహనాలపై పెట్రోల్ పోసి తగలబెట్టిన వైసిపి గుండాలను ఇంతవరకు పోలీసులు పట్టుకొని అరెస్టు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం నాగరాజు, మండల అధ్యక్షులు కొమ్మా శివ, మాజీ శాఫ్ డైరెక్టర్ దుద్యాల జయచంద్ర, మాజీ ఎంపీటీసీ కట్టా లోకేష్, కటికం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ఆర్సిహెచ్ మోనిటరింగ్ విస్తృత పిఎస్సిల తనిఖీ

విశాలాంధ్ర-నందలూరు :: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనీ మియా ముక్తి భార త్ ప్రోగ్రాంని పరి శీలించుటకు డాక్ట ర్ విజయ్ వారి వైద్య బృందం పి ఎస్ సి లను విస్తృత తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా అనీమియా ముక్తి భారత్ ప్రోగ్రాంలో గర్భిణీలకు మరియు కౌమారదశ పిల్లలకు ఏఎన్ఎం చేసిన రక్త పరీక్షలను మరల పరీక్ష చేయడం జరిగింది. అందులో ఏఎన్ఎంకు రక్త పరీక్షలను చేయు విధానం పైన అవగాహన కల్పిస్తూ, రక్తహీనత ఉన్న వారిని ఎలా గుర్తించాలి? మరియు వారికి ఎటువంటి చికిత్సను అందించాలి అన్నదానిపైన సి హెచ్ ఓ లకు ఉన్న పరిజ్ఞానాన్ని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ విజ య బృందం కోడూరు, ముక్క వారి పల్లి, ఓబులవారిపల్లి, పుల్లంపేట పుల్లంపేట, వై కోట, తంబళ్లపల్లి మరియు నందలూరు పీహెచ్సీలను సందర్శించడం జరిగింది. 16, 251 మంది కి పరీక్ష లు చేయగా అందులో 31 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించడం జరిగిందని డాక్టర్ సృజనా తెలిపారు. 693 మంది గర్భవతులకు పరీక్షలు చేయగా 24 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారికి చికిత్స ఇవ్వగా అనీమియా సాధారణ స్థాయికి వచ్చిందని డాక్టర్ సృజన తెలిపారు. కార్యక్ర మంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శేఖర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉద్యమ నేతలను గెలిపించుకుందాం : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మార్చి నెలలో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో పిడిఎఫ్, ఎమ్మెల్సీ అభ్యర్థులు ఉద్యమ నేతలు కత్తి నరసింహారెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి మంగళవారం పెనగలూరు మండల పరిధిలోని ప్రభుత్వ ప్రయివేట్ డిగ్రీ కళాశాలలో, గ్రామసచివాలయాలలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు శివరామకృష్ణదేవరా,ఎపి అంగన్ వాడి యాని యన్ జిల్లా కో కన్వీనర్ నంద్యాల సరోజమ్మ, పెనగలూరు సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ, పుల్లంపేట సిపిఐ మండల కార్యదర్శి రాజబోయిన సెల్వం కుమార్ తదితరులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించి, పరిష్కరించే వారిని కష్టపడి గెలిపించుకుని శాసనమండలి లో ఉద్యమ నేతల వాణిని వినిపిద్దామని ఓటర్ల కు పిలుపు ఇచ్చారు.

ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చి గిరిజనుల కడుపు కొట్టొద్దు

ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బుక్కే విశ్వనాథ నాయక్

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: బోయ బొంతు వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని ఏక సభ్య కమిషన్ శ్యాముల్ ఆనంద్ కుమార్ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఏకసభ్య కమిషన్ అవగాహన సదస్సు అధ్యయన శిబిరంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ముఖ్య విశ్వనాథ నాయక్ లంబాడ సంఘం జాతీయ నాయకులు మూడే శంకర్ నాయకులు మాట్లాడుతూ... బోయ బొంతు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి గిరిజనుల కడుపు కొట్టొద్దని.. ఇటీవల కాలంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 52 లో తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 40 లక్షల జనాభా కలిగిన గిరిజన బిడ్డలు కేవలం 6% రిజర్వేషన్లతో ఇప్పటికీ అనేక రకాలుగా ఇబ్బందులు గురి అవుతున్నారని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాలేక అనేకమంది నిరుద్యోగులుగా ఉన్నారని ఇప్పటికి కూడా గిరిజన తండాలలో అభివృద్ధి జరగక పూరి గుడిసెలలో నివసిస్తున్నారని.. గిరిజన ఏజెన్సీ ప్రాంతాలు మన్యాలలో ఇప్పటికీ త్రాగునీరు విద్యుత్తు సౌకర్యం లేక అనేకమంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 52 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయం కోసమే బోయ వాల్మీకులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా ఆ ప్రయత్నం మానుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. అవసరమైతే బోయ వాల్మీకుల పైన అంత చిత్తశుద్ధి ఉంటే ఆ కుటుంబాలు బాగుపడడానికి ఆ కులస్తులు అభివృద్ధి చెందడానికి అవసరమైన అభివృద్ధి చెందడానికి కావలసిన వనరులు సమకూర్చి వారికి సహాయం చేయాలని అంతేగాని వేరే కులస్తులను మా జాబితాలు చేరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 6 శాతం ఉన్న రిజర్వేషన్లు 15 శాతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బొజ్జప్ప,అమరేంద్ర నాయక్, దివాకర్, చంద్ర నాయక్, వినోద్ కుమార్ నాయక్ ప్రభాకర్ నాయక్ చిన్న మునిస్వామి నాయక్, రామకృష్ణ శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

రేషన్ చౌకదకాణాలలో అవకతవకలు అరికట్టాలి

ప్రభుత్వ చౌక దుకాణాల్లో రైస్ దందా

విశాలాంధ్ర-కెవిపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి అర్హులైన తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికీ ఇంటివద్దకే నిత్యవసర సరుకులు అందిస్తున్నారు. అయితే కెవిపల్లి మండలంలోని ప్రభుత్వరేషన్ చౌకదకాణాలలో ప్రతి నెలా నిరుపేదలకు అందించే బియ్యం పంపిణీలలో డీలర్లు తమ చేతి వాటాలు ప్రదర్శిస్తున్నారని దళిత దప్పు కళాకారుల సంఘం, మండల కమిటీ సభ్యులు, ఆధ్యక్షుడు, ఊటుపల్లి, శ్రీనివాసులు, అమృతపూరి,రమణయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ దుకాణాలలో తూకాలలో కూడా చాలా వ్యత్యాసాలు, లబ్ధిదారుల వేలిముద్రలుతీసుకుని బియ్యం ఇవ్వకపోవడం, అడిగితే రేపు నెలలో రెండు నెలలకు కలిపి ఇస్తామని డీలర్లు వ్యంగంగా సమాధానాలు చెబుతున్నా రని, మండలంలోని అన్ని, చౌకదకాణాలపై అదికారులు దృష్టి సారించాలని విఆర్ఓలు, డీటీలు, ఇలాంటీ అవకతవకలు జరగకుండా వెంటనే తగుచర్యలు చేపట్టాలని, దళిత దప్పుకళాకారుల సంఘం, మండల, కమిటీ సభ్యులు కోరారు. ఇలాగే కొనసాగితే మండల స్థాయిలో, నిరసనలు, తెలియజేస్తామని, దళిత డప్పు కళాకారుల అధ్యక్షుడు, ఊటుపల్లి,శ్రీనివాసులు,అమృతపూరి,రమణయ్య, ఉపాధ్యక్షుడు, ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పసల, వీరాంజనేయులు, కమీటీ సభ్యులు,శ్రీరాములు,శేషాద్రి హెచ్చరించారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

ఇబ్రహీంపేట గ్రామస్తులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని పెన్నపేరూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని ఒంటిమిట్ట తాహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డికి మంగళవారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకెళితే ఒంటిమిట్ట మండలంలోని పెన్నపేరూరు గ్రామ పొలంలో సర్వే నెంబరు 712లో ఎకరా 89 సెంట్లు, 713లో ఎకరా 39 సెంట్లు ఇబ్రహీం పేట గ్రామానికి చెందిన నేలటూరి మధుసూదన్‌రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించుకొని చదును చేసి మామిడిచెట్లు, చీనీ చెట్లు వేశాడన్నారు. ఆ భూమి ప్రభుత్వ భూమి, ఏడబ్ల్యుఓ భూమి అని దురాక్రమణకు గురైనట్లు వారు తెలిపారు. ఈ విషయంపై ఇంతవరకు ఎంతమందికి ఎన్నో అర్జీలు పెట్టినా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి పై విషయంగా అర్జీ ఇచ్చామన్నారు. అలాగే పెన్నపేరూరు గ్రామ పొలంలో సర్వే నెంబరు 691లో 2 ఎకరాల 17 సెంట్లు ప్రభుత్వ స్థలంలో ఎక్‌సాల్ పర్మిషన్‌గా 4.50 ఎకరా ప్రభుత్వ భూమి స్థలాన్ని దురాక్రమణ జరిగిందన్నారు. ఈ భూమిని మల్లి రాజేశ్వర్‌రెడ్డి సన్నాఫ్ బసిరెడ్డి వీరు ఇబ్రహీంపేట గ్రామ నివాసులు. అలాగే వెంకటాయపల్లె గ్రామ పొలంలో స్మశానాన్ని కూడా ఆక్రమించారన్నారు. పెన్నపేరూరు గ్రామ పొలంలోని ఇబ్రహీంపేట వాసులైన అట్లూరి నరసింహులు సర్వే నెంబరు 707, 708లో దాదాపుగా 5 ఎకరాల భూమిని ఆక్రమించినట్లు వారు తెలిపారు. అలాగే పెన్నపేరూరు గ్రామంలో పిడుగు చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి 2ఎకరాలకు పైగా ఆక్రమించాడు. అలాగే రాజగుంటపల్లె గ్రామ పొలానికి సంబందించిన సర్వే నెంబరు 4లో మల్లి శివరామిరెడ్డి పేరు మీద సుమారు 2 ఎకరాలు పైగా ఆక్రమించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.రామిరెడ్డి, కె.రామసుబ్బారెడ్డి, సుధాకర్, సురేష్ కుమార్‌రెడ్డి, అయ్యవారమ్మ, పద్మావతి, పద్మావతమ్మ, ప్రసన్న, శోభారాణి, రత్నమ్మ పాల్గొన్నారు. అనంతరం తాహసీల్దార్‌ను వివరణ కోరగా విచారించి ప్రభుత్వ స్థలాలను కాపాడుతామన్నారు.

ఉద్యమనేతల గెలుపు చారిత్రక అవసరం: సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: వచ్చేనెల మార్చిలో నిర్వహించనున్న శాసన మండలి ఎన్నికల్లో పశ్చిమ రాయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజుల గెలుపు చారిత్రక అవసరమని సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాలలో మంగళవారం వారు కత్తి నరసింహారెడ్డి, నాగరాజులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థి సంఘ నేతగా సమస్యలపై ఉద్యమిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 28 ఏళ్లపాటు పనిచేసి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేతగా ఎదిగి అన్ని రకాల మేనేజ్మెంట్లకు చెందిన అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎనలేని పోరాటాలు కొనసాగించి, ఎవరు అధికారంలో ఉన్న తటస్థంగా నిర్మాణాత్మకంగా ఉంటూనే నిర్మోహమాటంగా ఉపాధ్యాయ సమస్యలను ఎత్తి చూపగల ధైర్య శాలి కత్తి నరసింహారెడ్డి అన్నారు. ఇలాంటి ప్రజా ఉద్యమ నేతలను మరోసారి శాసనమండలిలో గళం వినిపించడానికి ఈ ఏడాది మార్చి నెలలో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కత్తి నరసింహారెడ్డి గారికి ఓటు వేసి భవిష్యత్తు కర్తవ్యానికి పునాదిగా నిలవాలన్నారు. అదేవిధంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా పోతుల నాగరాజు పోటీ చేస్తున్నారు సామాజిక ఉద్యమ నేతగా నాగరాజు కూడా విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు నిర్వహించి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జైలు జీవితాలు గడిపిన ఉద్యమ నాయకుడు అన్నారు. గత 32 సంవత్సరాలుగా అనేక ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై ప్రజా ఉద్యమాల నిబద్ధతుడుగా ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని సైతం వదులుకుని సామాజిక పోరాటానికి జీవితాన్ని అంకితం చేసిన పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రపంచానికి పెట్టుబడిదారీ సమాజమే ప్రమాదకరం: సీపీ

విశాలాంధ్ర- మదనపల్లిరురల్: ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 21 న రెడ్ బుక్ డే దినంగా జరుపుకొంటున్నారని, ఈ సందర్భంగా సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో రెడ్ బుక్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఇంతవరకు గడిచిన సమాజాలలో దోపిడీ బానిసత్వం కొనసాగిందని,ఆధునిక పెట్టుబడిదారీ సమాజంలో ప్రజలు రెండు వర్గాలుగా చీలిపోయారని,ఒకటి దోపిడీ చేసేవర్గం రెండు దోపిడీకి గురైయ్యే వర్గాలుగా రెండు శత్రు శిబిరాలుగా నిలిచారని,ఆధునిక పెట్టుబడిదారీ సమాజంలో ఆర్థిక అసమానతలు కొనసాగుతా యని,సంపద అతి తక్కువ మంది చేతుల్లో పోగవుతుందని,అధిక ఉత్పత్తులు వల్ల సంక్షోభాలు వస్తాయని, కార్మికుని అదనపు శ్రమ వల్ల పెట్టుబడిదారుడికి లాభాలు వస్తాయని,ఈ దోపిడి సమాజం కొనసాగినన్ని రోజులు ఆర్థిక అసమానతలు కొనసాగుతాయని, కార్ల మార్క్స్,ఎంగిల్స్ మహాశయులు పెట్టుబడిదారీ సమాజంలో శ్రమ దోపిడీ ఈ విధంగా జరుగుతుందో కళ్ల కట్టినట్టుగా కమ్యూనిస్టు ప్రణాళిక, క్యాపిటల్ గ్రంథంలో వివరించారన్నారు.మార్క్స్ 1848 సంవత్సరంలో కమ్యునిస్టు ప్రణాళి కలో చెప్పిన విషయలే నేటికీ ప్రపంచంలో కొనసాగుతున్నాయని అన్నారు. అగ్రరాజ్యంగా చెప్పుకొనే అమెరికా దేశంలో వచ్చిన ఆర్థిక సంక్షోభాలకు మార్క్స్ రాసిన క్యాపిటల్ గ్రంథమే దిక్సూచికగా మారిందన్నారు. పెటుబడిదారీ దేశాలు ఆర్థిక సంక్షోభాల నుండి బయట పడటానికి నేడు పెట్టుబడిదారీ దేశాలలో యూనివర్సిటీ యువత మొత్తం క్యాపిటల్ గ్రంథం పైన పరిశోధనలు చేయడం ప్రారంభించారని,పెట్టుబడిదారీ సమాజం పతనావస్థకు చేరిందని, అంతిమంగా రాబోయేది శోషలిజమేనని ప్రపంచానికి శోషలిజం అనివార్యమని అన్నారు. భారత దేశంలో పెట్టుబడిదారులతో పాలక వర్గం,మత ఛాందసవాధులు జతకట్టారని, అధికారం కోసం దేశ సంపదను పెట్టుబడిదారీ వర్గం చేతుల్లో పెడుతున్నారని, బరితెగించి పాలకవర్గం మత ఛందస్సువాదులు,పెట్టుబడిదారులు చెట్టాపట్టాలు వేసుకొని తిరుగుతున్నారని, ఈ కలయిక దేశానికి ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి క్రిష్ణప్ప, సాంబ శివ,విశ్వనాథ నాయక్, నియోజకవర్గ కార్యదర్శి కె మురళి, తిరుమల,శోభా, ఇంద్రాణి పాల్గొన్నారు.

విద్యార్థినుల సంరక్షణ బాధ్యత ప్రిన్సిపాళ్లదే

- విద్యార్థినులతో అనుచితంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు
- జిల్లా ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యార్థినుల సంరక్షణ బాధ్యత ప్రిన్సిపాళ్ళపై ఉంటుందని, విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలుంటాయని జిల్లా ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ తెలిపారు. అన్నమయ్య జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుపై జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ జిల్లా ప్రత్యేక అధికారులు, ఏపీ మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాలు, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, మహాత్మా జ్యోతిభా పూలే రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినుల సంరక్షణ బాధ్యత ప్రిన్సిపాళ్ళపై ఉంటుందని, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. కొంతమంది ఉపాధ్యాయుల వల్ల పాఠశాలల్లో జరుగుతున్న వేధింపులను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకోవాలని ఆయన అన్నారు. హిమోగ్లోబిన్ పరీక్ష తదితర పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. బాలికలతో మాట్లాడి బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించే ఉపాధ్యాయులను గుర్తించాలని సూచించారు. కొందరు ప్రత్యేక అధికారులు పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించిన సందర్భంగా పరిశీలించిన విషయాలను కలెక్టర్‌కు తెలియజేశారు. కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్ల దుస్థితికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆరా తీశారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డి ఆర్ ఓ సత్యనారాయణ, ఏపీ మోడల్ స్కూల్స్, తదితర రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, జిల్లా కలెక్టర్ నియమించిన ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కోసమే గృహ సారధులు

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపం నందు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం ప్రజలకు చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించి ఏ ఒక్క కుటుంబంలో కూడా లబ్ధి పొందని కుటుంబం ఉంటేఆ పథకం ఆ కుటుంబానికి ఎందుకు వర్తించలేదు వివరించి సమస్య పరిష్కారాల కోసం గృహ సారధులు , సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పార్టీ పటిష్టతకు మరియు రాబోవు ఎన్నికల్లో గెలుపు తథ్యం అనే నినాదంతో ముందుకు పోవాలనే సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకుపోయి పథకాలపై పూర్తి అవగాహన కల్పించడం కోసమే ఈ యొక్క పదవులు చేపట్టడం జరిగిందని దీనిని తూచా తప్పకుండా ప్రతి ఒక్క గృహ సారథి సచివాలయ కన్వీనర్ పాటించాలని కోరారు. పీలేరు నియోజకవర్గ పరిశీలకులు సహదేవ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి ముసలివారి వరకు ఏదో ఒక రూపంలో పథకం అందించే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగనన్న ప్రభుత్వమే అని ఇది ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు. మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మనం గెలుపును సాధించాలంటే గృహ సారథులు సచివాలయం కన్వీనర్లు పార్టీ పథకాలను బలోపేతం చేసి సైనికుల్లా పని చేస్తేనే గెలుపు తధ్యమని తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వము చేయనటువంటి పథకాలు మన జగన్మోహన్ రెడ్డి చేపట్టారని దీనిని మనందరం గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ జడ్పీటిసి కాకర్ల పద్మజాలోకవర్ధన్ ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, ఆగాముద్దీన్, మైనార్టీ సీనియర్ నాయకుడు జుబేర్ అహ్మద్, సతీష్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ రెడ్డప్ప మైనార్టీ యువ నాయకులు వేంపల్లి ఫయాజ్ వేంపల్లి, బావాజీ, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ లో 36,373 రూపాయల రికవరీ: పీడీ

విశాలాంధ్ర-పీలేరు: మం డ లంలో జరిగిన ఉపాధి హామీ పనులపై ని ర్వ హించిన సామాజిక తనిఖీ లు 36,373 రూపా యలు రికవరీ కి ఆదేశించి నట్లు పీడి రవికుమార్ తెలిపారు. ఏప్రిల్ ఒకటి 2021 - 2022 మార్చి 31 తేదీ వరకు మండలంలో జరిగిన 978 ఉపాధి హామీ పనులకు గాను 7కోట్ల 08 లక్షలు 856 వేల రూపాయలు ప్రభుత్వ వ్యయం తో ఉపాధి హామీ పనులు నిర్వహించి కూలీలకు ఉపాధి కల్పించామని తెలిపారు. అయితే ఉపాధి హామీ పనుల్లోని మాస్టర్లు లో, లెక్కలలో తప్పిదాలు జరిగిన 36,373 రూపాయలను సిబ్బంది నుండి రికవరీకి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో గంగయ్య, డీవీవో ప్రకాష్, ఏపీడి మధుబాబు, ఏపీవో సుజాత ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ సారధుల పనితీరుతో ప్రజల్లో చైతన్యం కలగాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి

విశాలాంధ్ర-సిద్దవటం : గృహ సారధుల పనితీరుతో రాష్ట్ర ప్రజల్లో చైతన్యం కలగాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డిలు పిలుపునిచ్చారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ శ్రీ కనకదుర్గ కళ్యాణ మండపంలో మంగళ వారం సిద్దవటం మండల సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులతో "మా నమ్మకం నువ్వే జగన్" గృహ సారధుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులు కృష్ణమూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు తమ పని తీరువలన రాష్ట్ర ప్రజల్లో చైతన్యం కలిగేల విధుల్లో చురుగ్గా పనిచేయాలని మనమందరం బాగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధి కోరకు అవసరమైతే మనలో ఉండే సలహాలు సూచనలు కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్దామని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజల కోసం పాదయాత్ర చేసిన నేటి సీఎం అభివృద్ధి కోరకు నవరత్నాలను ప్రవేశపెట్టడంతో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచి అ ఘనతను దక్కించుకున్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తొలగించాలని నిర్ణయించుకున్నారన్నారు. వాలంటీర్లు భయపడాల్సిన అవసరం లేదని మీ వెంట మేమున్నామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి వాలంటీర్లకు భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ, జడ్పీటిసి శ్రీకాంత్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మేరువ మల్లేశ్వరి, సింగల్ విండో అధ్యక్షుడు జగదీష్ కుమార్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతువిభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి, ఉపాసి రమణారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీసర్పంచులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

పులివెందులలో భారీ ఎత్తున ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో ఎన్నడూ లేని విధంగా మంగళవారం భారీ ఎత్తున నిషేదిత ప్లాస్టిక్ కవర్లను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాడిన సమాచారం మేరకు మున్సిపల్ అధికారులు వ్యూహాత్మకంగా వ్యవహరించి సుమారు 1500కిలోల వరకు కవర్లను పట్టుకున్నారు. నిషేదిత ప్లాస్టిక్ కవర్లు పట్టుబడిన వారిలో ఎక్కువ మంది ఆర్యవైశ్యులే (వ్యాపారులు) కావడం మరొక విశేషం. పర్యావరణ పరిరక్షణ కోసం నిషేదిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకునేందుకు గత మూడు రోజులుగా మున్సిపల్ అధికారులు దాడులకు ఉపక్రమించారు. ఈ క్రమంలో మంగళవారం మారుతీథియేటర్ రోడ్డు మార్గంలో సురేష్, మల్లికార్జున దుకాణాలపై మున్సిపల్ సిబ్బందితో కలిసి అధికారులు ఒక్కసారిగా మెరుపుదాడులు చేశారు. చాలా కాలం నుంచి నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా తగ్గించి గుడ్డ సంచులు వాడాలని మున్సిపల్ అధికారులు హెచ్చరిస్తున్నా వారి మాటలను పెడచెవిన పెట్టిన కొంత మంది వ్యాపారులు వారి ఆదాయమే పరమావదిగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఈ నిషేదిత ప్లాస్టిక్ కవర్ల విక్రయం ద్వారా లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. కానీ మున్సిపల్ అధికారుల దాడులతో వారి ఆశలు అడియాశలయ్యాయి. అధికారులు వ్యూహాత్మకంగా దాడులు చేసి దాదాపు 1500కిలోల నిషేదిత ప్లాస్టిక్ కవర్లను పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉండ వచ్చని అధికారులు అంచ నా వేస్తున్నారు. పట్టు బడిన వారిలో సురే ష్ అను వ్యాపారికి రూ.10వేలు, మల్లికార్జు న అనువ్యాపారికి రూ.20వేలు చొప్పున జరిమానా విధించినట్లు అధికారులు వెల్లడిం చా రు. మున్సిపల్ కమిషన రు నరసింహారెడ్డి మాట్లాడుతూ పులివెందులను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఈ దాడులు నిర్వహించామన్నారు. మున్ముందు మరికొంత కాలం పాటు ఈ దాడులు

కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ప్లాస్టిక్ మాఫియాను ఎంత త్వరగా అరికడితే అంత మంచిదని స్థానికులు చెబుతున్నారు. ఆ దిశగా అధికారులు అరికట్టేందుకు మరింత కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక ఆవిర్భావ దినోత్సవం రాయచోటిలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి నరసిం హులు మాట్లాడుతూ నేడు పెట్టుబడిదారీ సమాజంలో పెరుగుతున్న అసమానతలు, పేదరికం నుంచి విముక్తికి సోషలిజమే ప్రత్యామ్నాయంగా ప్రజలను సమాయాత్తం చేసేందుకు 1847లో మార్క్స్ ఏంగెల్స్ రాసిన కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక నేటికీ మార్గం చూపిస్తోందన్నారు. నేటి ధనస్వామ్య ఆధిపత్య సమాజంలో సామాన్యుల బతుకులు ఛిద్రమవుతోందని, కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో వర్గ పోరాటాలతో ఈ పరిస్థితిని మార్చాలన్నారు. అమెరికా సామ్రాజ్యవాద పెత్తనం నుంచి ప్రపంచ ప్రజల విముక్తి కోసం నేడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ ఈ సందర్భంగా సంఘీభావం తెలుపు తున్నదన్నారు. నేటి ప్రతికూల పరిస్థితుల్లో సోషలిజాన్ని ముందుకు తీసుకు పోతున్న సోషలిస్ట్ దేశాల ప్రజా ప్రభుత్వాలకు సీపీఐ ఎల్లప్పుడూ సహకారంగా ఉంటుం దన్నారు. స్త్రీ శీలంతో సహా చనుబాలు కూడా సరుకులుగా మారి మార్కెట్ విరాట' చక్రబంధనంలో విల విల్లాడుతున్న సమయంలో ప్రజలకు ప్రత్యామ్నాయ సమాజం కోసం పోరాడే కమ్యూనిస్ట్ నాయకత్వంలో ప్రజలందరూ పోరాటాలు సిద్ధం గావాలన్నారు. అందులో భాగంగా ఎంఎల్సీ ఎన్నికలలో పీడీఎఫ్ అభ్యర్థులు అయిన కత్తి నరసింహా రెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలన్నారు. నేటి బీజేపీ ఫాసిస్ట్ పాలనలో ప్రజాస్వామ్యం కాలరాయ బడుతుంటే ప్రజాస్వామ్య రక్షణ కోసం ప్రజాస్వామ్య వాదులందరూ ఉద్యమాలలో కలసి రావాలన్నారు. ఉద్యోగ, కార్మిక, దళిత సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న వామపక్ష ఉద్యమాలలో ప్రజలు భాగస్వామ్యం విస్తృతంగా పెరగాలన్నారు. ఈ సమావేశంలో ఢీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి సుధీర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా నాయకురాలు సుమిత్రమ్మ. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో నే బిసిలకు పెద్దపీట

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పాలన వ్యవస్థలో కీలకమైన చట్ట సభలలో దేశంలోనే తొలిసారిగా 60 శాతం ఎమ్మెల్సీ సీట్లు బీసీలకు కేటా యించటం చారిత్రాత్మకమైన రాజకీయ విధాన నిర్ణయమని అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొ న్నా రు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ ఎమ్మెల్సీ సీట్ల కేటాయింపులో 80శాతం అవకాశం కల్పించడం న్యాయమైన, సాహ సోపేతమైన రాజకీయ నిర్ణయమని, గతంలోనూ రాజ్యసభలో సైతం బీసీలకు 50శాతం సీట్లు కేటాయించడం సామాజికవి బిన్యాయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని దీనికి సీఎం వైఎస్ జగన్‌కి ఆంధ్ర ప్రదేశ్ బిసిల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నదన్నారు. నేటి వరకు చట్టసభల్లో అడుగుపెట్టినటువంటి ఎంబీసీ , వడ్డెర సామాజిక వర్గానికి చెందిన చంద్రగిరి ఏసురత్నంకు, శ్రీకాకుళం జిల్లా నుండి రామారావుకు ఎమ్మెల్సీ కేటా యించడం హర్షణీయమని అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యే బీసీ లు బిసిల సమస్యల పరిష్కారానికి బీసీల ఆకాంక్షలు, హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఆనాడూ ఎన్ టి రామారావు బిసిలకు న్యాయం చేశాడు ఈనాడు అంతకుమించి బీసీలకు పెద్దపీట వేసింది సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనాడు ఎన్ టి ఆర్ ను బిసిలు గుండెల్లో పెట్టుకున్నారు ఈనాడు అంతకుమించి బీసీలకు పెద్దపీట వేసిన జగన్ అన్నను బిసిలు గుండెల్లో పెట్టుకుంటారు బీసీలకు ఇంత పెద్దపీట వేసిన జగన్ మోహన్ రెడ్డి గారిని ఎప్పటి మరిచిపోయారు అన్నారు. విజయభాస్కర్, సర్పంచ్ ఈశ్వరయ్య, వైసీపీ నాయకులు శంకర్ యాదవ్ లు పాల్గొన్నారు.

26న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -రాజంపేట:రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం తిరుపతి మరియు ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన మండల పరిధిలోని కొత్త బోయినపల్లి వద్ద ఉన్నటువంటి శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల ఆవరణంలో నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని క్షత్రియ సేవా సంఘం ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు, క్షత్రియ సేవా సంఘం ఫెడరేషన్ అధ్యక్షులు సి.హెచ్ వెంకటపతిరాజు, కార్యదర్శి డి.సత్యనారాయణ రాజు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరం నందు ప్రముఖ వైద్యులచే గుండె, కిడ్నీ, ఎముకలు, నరములు, షుగర్, హైపర్ టెన్షన్, స్త్రీల వ్యాధులు మొదలగు అన్ని రకముల జబ్బులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందించబడతాయని, అలాగే ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎం.ఎస్ జనరల్ సర్జరీ డాక్టర్ ఎస్.బాలరామరాజు, ఎస్.చక్రధర్ ఎం.ఎస్ జనరల్ సర్జరీ, ఎస్.మహేష్ ఎం.ఎస్ జనరల్ సర్జరీ, భాస్కర్ రాజు ఎం.ఎస్, వెంకటరమణ ఎం.డి., డి.ఎం గుండె వైద్య నిపుణులు, జయప్రకాష్ ఎం.డి.,డి.ఎం నరముల వైద్య నిపుణులు, మారుతీ కృష్ణ, వంశీ ఎం.బి.బి.ఎస్, ఎం.ఎస్ ఎముకల వైద్య నిపుణులు, సురేంద్ర ఎం.ఎస్, డి.ఓ ఎయిమ్స్ ఆప్తల్మాలజీ, రవి రాజు చక్కెర వ్యాధి నిపుణులు, ఎస్.బాలరాజు ఊపిరితిత్తుల నిపుణులు, గైనకాలజిస్టులు గాయత్రి, రేఖ, శ్రీహరి నాయుడు వంటి ప్రముఖ వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని సేవలందిం చనున్నారని తెలిపారు. క్షత్రియ సేవా సంఘం వారిచే ఆధునిక పరికరములతో షుగర్, బీపీ, ప్రత్యేక కంటి పరీక్షలు మరియు ఈసీజీ మొదలైన ప్రత్యేక వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించ నున్నారని తెలిపారు. ప్రజలు ఈ సదవకాశన్ని వినియోగిం చుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8000334675 నెంబరును చరవాణి ద్వారా డాక్టర్ బాలరాజు ను సంప్రదించాలని తెలిపారు.

శిరిడీ సాయినాథ స్వామి సేవలో రెడ్డయ్య కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండల వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య వారి సతీమణి, తల్లి, దండ్రి, మేనల్లుడు, బావ, అక్క, వారి దాయాదులు మొత్తం కలిసి 24 మంది కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా శిరిడీ సాయినాథస్వామి పట్టణం చుట్టుపక్కల అనుబంధ దేవాలయాలు నాసిక్, ముక్తాదామ్, పంచవటి, త్రైంబేశ్వరం, శనిసింగనాపురం, ఔరంగాబాద్, ఎల్లోరా తదితర అమ్మవారి టెంపుల్ తదితర ఆలయాలను సోమ, మంగళ, బుధ వారాలలో సందర్శించనున్నారు. ఆయా దేవాలయాల్లో స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకాలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారు విశాలాంధ్ర విలేకరితో ఫోన్‌లో మాట్లాడుతూ మండల ప్రజలకు ఏ కష్టమొచ్చినా, ఆపద వచ్చినా సమస్య ఏదైనా సరే ? మండల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆ అవసరాన్ని సమస్యను బట్టి తెలిపితే చాలు క్షణాల్లో బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎప్పుడు చేతనైనంత సాయం చేసేందుకు సిద్ధంగా ఉంటానని తన ఇంటి తలుపులు నిత్యం తెరిచే ఉంటాయని ఎప్పుడైనా తలుపు తట్టవచ్చని భగవంతుని సాక్షిగా భరోసా ఇస్తున్నానన్నారు. మండల ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాటు రైతులు పాడిపంటలతో కళకళలాడాలని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పోతిరెడ్డి రెడ్డయ్య అన్నారు. ఈ పర్యటనలో రెడ్డయ్య సతీమణి మండల మాజీ ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, వారి తనయులు చంద్రిక (ఎంబిబిఎస్), మనోజ్‌కుమార్‌రెడ్డి, రిటైర్డు వీఆర్ఓ అబ్బిరెడ్డి, వారి సతీమణి, రామచంద్రారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మారారెడ్డి తదితరులు పాల్గొన్నారు.